## మూసీ ప్రక్షాళన పేరుతో అవినీతి: కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్‌జిల్లా:** తెలంగాణలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు అవినీతిమయంగా మారాయని కేంద్రమంత్రి బండిసంజయ్ విమర్శించారు. సోమవారం(సెప్టెంబర్30) బండిసంజయ్ మీడి యాతో మాట్లాడారు.'మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నర కోట్ల అవినీతికి తెర లేపారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక హైడ్రా పేరుతో డ్రామాలు చేస్తోంది.


# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 12


## ఆస్పత్రిలో చేరిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్:** భారాస ఎమ్మెల్సీ కవిత నగరంలోని ఓ ఆస్పత్రిలో చేరారు. వైద్యపరీక్షల కోసం ఆమె చేరినట్లు భారాస వర్గాలు తెలిపాయి. దిల్లీ మద్యం కేసులో అరెస్టయి తిహాడ్ జైలులో ఉన్నప్పుడు కవితకు గైనిక్ సమస్యలు వచ్చాయి. అప్పట్లో ఆమె చికిత్స తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి నేడు ఆస్పత్రిలో చేరారు. సాయంత్రానికి వైద్య పరీక్షలు పూర్తికానున్నాయి.


మంగళవారం, 1 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


# 9న టీచర్ నియామక పత్రాలు

## ఎల్‌బి స్టేడియంలో కార్యక్రమం నిర్వహించి అందజేస్తాం: సీఎం రేవంత్

- 65 రోజుల్లోనే డీఎస్సీ పూర్తి చేశాం.. విద్యా రంగానికి నిధులు పెంచాం
- నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం
- విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా బడులను కొనసాగిస్తామని వెల్లడి
- డీఎస్సీ-2024 ఫలితాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి
- త్వరలోనే గ్రూప్-1 పరీక్షల ఫలితాలను విడుదల చేస్తామని ప్రకటన




**హైదరాబాద్:** డీఎస్సీ-2024 కింద ఎంపిక య్యే ఉపాధ్యాయులకు అక్టోబర్ 9న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే కార్యక్రమంలో నియామక ప త్రాలను అందజేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవం త్‌రెడ్డి ప్రకటించారు. దసరా నాటికి టీచర్ల నియా మక ప్రక్రియ పూర్తి చేయాలన్నదే తమ లక్ష్యమ న్నారు. ఈ మేరకు 65 రోజుల్లోనే డీఎస్సీ పూర్తి చేశామని.. విద్యను పేదవాడి ముంగిటకు చేర్చడ మే ధ్యేయంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ నియామక పరీక్ష ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సచివా లయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తమ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు. డీఎస్సీ రాసిన వారి మెరిట్ జాబితాల్లోంచి ఒక్కో పోస్టుకు ముగ్గురి చొప్పున ఎంపిక చేస్తామని.. ఆ జాబితాలను జిల్లా సెలక్షన్ కమిటీ (డీఎస్సీ)కి పంపుతామని సీఎం చెప్పారు. అక్కడ తుది ఎంపిక జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒకే ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందని.. అదీ 7,857 మంది టీచర్లనే నియమించిందని పేర్కొన్నారు. అదే తాము అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే వివిధ ప్రభుత్వ శాఖల్లో 30 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు.

# గుడ్డిగా యంత్రాలను పంపుతారా..

## కూల్చివేతల్లో అడుగడుగునా నిబంధనల ఉల్లంఘనలు

**స్టే ఉన్నా ఎలా చర్యలు చేపడతారు?**

**సర్వేకు ముందు నోటీసులు ఇవ్వరా?**

**హైడ్రా కమిషనర్, అమీన్‌పూర్ తహసీల్దార్‌లను నిలదీసిన హైకోర్టు**

**ఇలాగైతే జీవో 99పై స్టే ఇస్తామని హెచ్చరిక**

**కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశం**



**హైదరాబాద్:** "పొలిటికల్, అధికారంలోని బాస్‌లు చెప్పినట్లు వింటే బలయ్యేది మీరే. ప్రస్తుత పోస్టులోనే ఎప్పటికీ ఉండరు. బాస్ అసంతృప్తికి గురైతే మరోచోటికి బదిలీ చేస్తారు. నిబంధనలను ఉల్లంఘించి బాస్‌లు చెప్పినట్లు వింటే ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది" అని హైకోర్టు హెచ్చరించింది. హైడ్రా ఏర్పాటు లక్ష్యాలు ఉన్నతంగా ఉన్నప్పటికీ పనితీరు మాత్రం అసంతృప్తికరంగా ఉందని ఆక్షేపించింది. కేవలం కూల్చివేతలు తప్ప మరో పని చేయడంలేదని, విపత్తుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ లాంటివి పట్టించుకోవడంలేదని వ్యాఖ్యానించింది. అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారంలో వ్యక్తిగతంగా హాజరైన అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ, ఆన్‌లైన్ ద్వారా హాజరైన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌లపై సోమవారం హైకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. కూల్చివేతల వ్యవహారంలో అడుగడుగునా నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పేర్కొంది. కూల్చివేతలకు మనుషులు, యంత్రాలను పంపాలని తహసీల్దార్ అడిగితే ఆదివారం నాడు కూల్చివేతలకు మద్దతు ఇవ్వబోమని చెప్పాల్సిన హైడ్రా.. దానికి విరుద్ధంగా ఆదివారం ఉదయం 7.30 గంటలకే కూల్చివేతలు చేపట్టిందని, ఇది హైకోర్టు ఫుల్‌బెంచ్ తీర్పునకు విరుద్ధమని పేర్కొంది. ఇప్పటికే నిర్మాణాలను కూల్చివేసినందువల్ల స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సి ఉందంది. పిటిషనర్లకు తెలియకుండా జరిగిన చర్య మొత్తం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. అమీన్‌పూర్‌లోని సర్వే నం.164లోని ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలను 48 గంటల్లో తొలగించాలంటూ సెప్టెంబరు 20న తహసీల్దార్ ఇచ్చిన నోటీసును సవాల్ చేస్తూ డాక్టర్ మహమ్మద్ రఫీ, అమీన్‌పూర్‌కు చెందిన గణేష్ కన్‌స్ట్రక్షన్స్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. దీంతోపాటు పటేల్‌గూడలో విల్లాల కూల్చివేతలపై ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ కె.శ్రీనివాసరావు మరో పిటిషన్ దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం విచారణ చేపట్టారు.

### సర్వే విధానం తెలుసా?

పిటిషనర్లు 2021లో స్థలం కొనుగోలు చేశాక.. ఆ విషయం 2024 మార్చిలో తెలిసిందని, ఏప్రిల్ 1న సర్వే చేశామంటున్నారని, సర్వేకు ముందు పిటిషనర్లకు నోటీసులు ఇవ్వరా అంటూ తహసీల్దార్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. అసలు సర్వే చేసే విధానం ఏమిటో తెలుసా అని నిలదీశారు. కలెక్టర్ ఆదేశాలతో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే చేశారని తహసీల్దార్ తెలపగా.. నోటీసులు ఇవ్వకుండా ఎలా చేశారని ప్రశ్నించారు. భవన నిర్మాణ అనుమతుల రద్దు.. విద్యుత్తు కనెక్షన్ రద్దుపై పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించి స్టే పొందారన్నారు. పిటిషనర్లు ఈ ఏడాది - మిగతా 2వ పేజీలో

# మీ మేనిఫెస్టోల్లో పెట్టలేదా?

## మూసీ ప్రక్షాళన చేస్తామని బీఆర్ఎస్, బీజేపీ చెప్పలేదా?

## హైదరాబాద్‌ను బీఆర్ఎస్, బీజేపీ నేతలు కబళించారు

## 1500 చెరువుల కబ్జాల్లో 80 శాతం

## బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలవే

## అవసరమైనప్పుడు వారి పేర్లు కూడా బయటకు వస్తాయి

## బీజేపీలో ప్రజానాయకులెక్కడున్నారు?

## ఆ పార్టీలో 80 శాతం నాయకులే కాదు: : మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్:** మూసీ ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటుంటే బీఆర్ఎస్, బీజేపీ రాద్ధాంతం చేస్తున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్ కుమార్‌గౌడ్ మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను ఆ పార్టీలు ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్ట లేదా అని నిలదీశారు. మూసీపై ఒక్క గుడిసె కూడా ప్రభుత్వం తొలగించలేదని, అలాంటి ఉద్దే శం లేదని స్పష్టం చేశారు. సోమవారం గాంధీభ వన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరూ గ్లోబల్ వార్మింగ్ గురించి మాట్లాడుతుంటే బీఆర్ఎస్ నేతల మెదళ్లకు మాత్రం ఆ ఆలోచన రావడం లేదని వ్యాఖ్యానిం చారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నివేదిక ప్రకారం దేశంలో అత్యంత కల్మషమైన నదిగా మూసీ గుర్తింపు పొందిందని, ఇలాంటి పరిస్థితుల్లో మూసీ ని ప్రక్షాళన చేయడం వల్ల రంగారెడ్డి, నల్లగొండ,



హైదరాబాద్ జిల్లాలకు చెందిన 26 లక్షల మందికి మేలు జరుగుతుందన్నారు.

**వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు**

సోషల్‌మీడియాను ఉపయోగించి - 2వ పేజీలో

# మూసీ ప్రాజెక్టు కాంగ్రెస్‌కు రిజర్వు బ్యాంకు

## దేశ వ్యాప్త ఎన్నికల నిధుల కోసం భారీ కుంభకోణానికి శ్రీకారం: కేటీఆర్

## వివేక్, కేవీపీ లాంటి వారి ఇళ్లతోపాటు మీ సోదరుడి ఇంటిని కూల్చండి

## మూసీ బాధితులపాలిట రేవంత్‌రెడ్డి కాలయముడిలా మారారు



**హైదరాబాద్/అత్తాపూర్:** మూసీ ప్రాజెక్టు పేరుతో దేశంలోనే అతిపెద్ద కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభు త్వం తెర లేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టును కాంగ్రెస్ రిజర్వు బ్యాంకులా వాడుకోవా లని చూస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా పార్టీ ఎన్నికల నిధుల కోసమే ఈ ప్రాజెక్టు చేపట్టిందన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న వారి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాల యముడిలా మారారన్నారు. ప్రజా పాలన పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లు కూలుస్తోందన్నారు. రాష్ట్రం లో ఖజానా ఖాళీ అయిందని విమర్శలు చేసిన రేవంత్‌రెడ్డి ఎలాంటి ప్రయోజనం లేని మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు రూ.1.50 లక్షల కోట్లు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, మహ మూద్ అలీ, గంగుల కమలాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే గోపీనాథ్ తదితరులతో కలిసి సోమవారం తెలం గాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 2400 కిలోమీటర్ల 'నమామీ గంగే'ప్రాజెక్టుకు రూ. 40 వేల కోట్లు ఖర్చయితే 55 కిలోమీటర్ల మూసీ ప్రక్షాళనకు రూ.లక్షన్నర కోట్లు ఎందుకని ప్రశ్నించారు.

**కూల్చివేత బాధలు మాకు తెలుసు**

'పేద మధ్య తరగతి ప్రజలకు సొంతిళ్లు ఒక భావోద్వేగం. అప్పర్, మిడ్ మానేరు నిర్వాసితులుగా కూల్చివేత బాధ ఏంటో - మిగతా 2వ పేజీలో

# నిరంకుశ పాలనకు ప్రతీక బుల్డోజర్

**నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు**

**రాహుల్‌గాంధీకి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ**

**హైదరాబాద్:** రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం బుల్డోజర్ నిరంకుశ పాలనకు ప్రతీకగా మారిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో పౌర హక్కులను నిరం తరం ధిక్కరిస్తోందన్నారు. తెలంగాణలో బుల్డోజర్ పాలన ఆపాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీకి హరీశ్‌రావు సోమవారం బహిరంగలేఖ రాశారు. రాష్ట్రంలో అధికార దుర్వినియోగంతో దుష్టపాలన నడుస్తోం దని ఆ లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం, న్యాయాన్ని బుల్డోజర్ కింద తొక్కి అణచివేస్తూ రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతుందని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్,



హైడ్రా ప్రాజెక్టుల విషయంలో హైకోర్టు సోమవారం చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనంగా పేర్కొన్నారు. 'హైడ్రా, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల పేరిట పేద, మధ్యతరగతి కుటుంబాలను రేవంత్ రోడ్డున పడేస్తున్నారు. ఏళ్లుగా అన్ని చట్టపరమైన పత్రాలతో నివసిస్తున్న వారి ఇళ్లను లక్ష్యంగా చేసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ బుల్డోజర్ పాలన నడుపుతున్నారు. బుల్డోజర్ విధానం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ - మిగతా 2వ పేజీలో

## కేసీఆర్ ఒకప్పుడు పులి..ఇప్పుడు పిల్లిని చేశారు: అర్వింద్




**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై నిజామాబాద్ఎంపీ ధర్మపురి అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం (సెప్టెంబర్30)ఇందిరాపార్క్ వద్ద బీజేపీ చేపట్టిన రైతు దీక్షలో అరవింద్ మాట్లా డారు. 'రేవంత్‌రెడ్డి.. విదేశీ పర్యటనలు అవ సరం లేదు. గజ్వేల్‌లో కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఎకరాకు కోటి రూపాయలు సం పాదించారట. ఇది అధ్యయనం చేయ డానికి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు రైతులను పంపించాలని రేవంత్‌కు సలహా ఇస్తున్నా. కేసీఆర్ ఉద్యమం నడిపినన్ని రోజులు పులి. కేసీఆర్ స్పీచ్ మిస్ అవుతున్నాం. పిల్లల మాటలు విని కేసీఆర్ పిల్లి అయ్యా రు. కేసీఆర్ ఎక్స్‌పైర్ అయిన మెడిసిన్. జాతిపిత కావాల్సిన కేసీఆర్ పిల్లల అవినీ తికి పితగా మారారు'అని అరవింద్ ఎద్దేవా చేశారు.

# ట్రోలింగ్‌పై మంత్రి కొండా సురేఖ కంటతడి.. కేటీఆర్‌కు సీతక్క వార్నింగ్

**హైదరాబాద్:** మెదక్ పర్యటనలో మంత్రి కొండా సురేఖకు ఎదురైన అనుభవాన్ని సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు. అయితే ఈ దండ వ్యవహారంపై నడుస్తున్న ట్రోలింగ్‌పై ఎంపీ రఘునందన్‌రావు తనకు క్షమాపణలు చెప్పారని కొండా రేఖ అన్నారు. అంతేకాదు.. సోషల్ మీడియాలో తనను ట్రోల్ చేస్తోంది బీఆర్ఎస్సేనని ఆమె మండిపడ్డారు. సహచర మంత్రి కొండా సురేఖ మెడలో ఎంపీ నూలు దండ వేస్తే దాన్ని వక్రీకరించి దారుణంగా ప్రచారం చేస్తున్నారు. "ఇంచార్జీ మినిస్టర్‌గా మెదక్ పర్యటనకు వెళ్లా. అక్కడి ఎంపీ రఘునందన్ చేనేత సమస్యలు నాకు చెప్పి.. గౌరవంగా చేనేత మాల నా మెడలో వేశారు. చేనేత మాల చేసేప్పుడు దాన్ని పరీక్షగా చూశాను. చేనేత వృత్తుల వారికి సంబంధించిన గౌరవప్రదమైన నూలు అది. కానీ, కొంతమంది పోగై నన్ను ట్రోల్ చేస్తున్నారు. అయినా కూడా చెప్పుకోలేని విధంగా ట్రోల్ చేస్తున్నారు. నాకు నిద్ర, తిండి లేకుండా చేస్తున్నారు. మానసికంగా నన్ను వేధిస్తున్నారు. నాకు మద్దతుగా కొందరు బీఆర్ఎస్ ఆఫీసుకు వెళ్తే వాళ్ళని కొట్టారు. అధికారం కోల్పోయి పిచ్చిపట్టి దుర్మార్గమైన ప్రచారాలు చేస్తున్నారు. డబ్బులు ఇచ్చి మరీ సోషల్ మీడియాలో ట్రోల్ చేయిస్తున్నారు. బీఆర్ఎస్ నేతల ఇళ్లలో ఆడవాళ్లపై ట్రోల్ చేస్తే ఎలా ఉంటుంది?. చేనేత కార్మికుల ఓట్లతో గెలిచి పద్మశాలి బిడ్డను ఇంత




అవమానపరుస్తారా? అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలే చేశారామె. రెండోసారి అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్‌లో భారీ మార్పులు వచ్చాయి. నాకు మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తుందనే కేసీఆర్ మహిళకు మంత్రిపదవి ఇవ్వలేదు. బీఆర్ఎస్ నాయకులు డబ్బు మదంతో పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన మహిళలపై ఇలాంటి ట్రోలింగ్ చేస్తున్నారు. "ఉన్నత వర్గం అనే బలుపు బీఆర్ఎస్‌కు ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన మహిళలపై ఇలాంటి ట్రోలింగ్ చేస్తున్నారు. పనులు కావాలంటే నా దగ్గరికి రండి అని గత పాలకులు ఇబ్బంది పెట్టారు. హరీష్ డీపీ పెట్టుకొని ట్రోల్ చేస్తున్నారు. కేటీఆర్ హరీశ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి. డిస్కో డాన్సులు నేర్పిందే మీ చెల్లి. అమెరికా సంస్కృతి తెచ్చి బతుకమ్మకు అంటించింది మీ చెల్లి. బతుకమ్మ సహజత్వాన్ని - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 1 అక్టోబర్, 2024

# దసరాకు 6 వేల ప్రత్యేక బస్సులు

## నేటి నుంచి 15 వరకు నడుపుతాం: ఆర్టీసీ ఎండీ

**హైదరాబాద్:** దసరా సందర్భంగా ఆర్టీసీ ఆరు వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిందని సంస్థ ఎండీ సజ్జనార్ తెలిపారు. ట్రాఫిక్ నేపథ్యంలో ప్రయాణ సమయం వృథా కాకుండా శివారు ప్రాంతాల నుంచి ఈ బస్సులు నడపనున్నట్లు వెల్లడించారు. మహాలక్ష్మి పథకం అమలుతో గత ఏడాదితో పోల్చితే ప్రయాణికుల రద్దీ ఎక్కువయ్యే అవకాశముందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ప్రజలకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా యాజమాన్యం ఏర్పాట్లు చేసింది. అక్టోబరు 1 నుంచి 15 వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. వీటిలో ముందస్తు రిజర్వేషన్లు ఉంటాయి. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రలకు ప్రత్యేక బస్సులు నడుపుతాం. ఇవి ఎంజీబీఎస్, జేబీఎస్, ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, సంతోష్‌నగర్, కేపీహెచ్‌బీ తదితర శివారు ప్రాంతాల నుంచి అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కుర్చీలు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చుతున్నాం. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి, ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాలకు బస్సులు నడిపేలా ఏర్పాటు చేశాం. దసరా రద్దీ నేపథ్యంలో 9, 10, 11 తేదీల్లో మరిన్ని బస్సులు నడుపుతాం. జాతీయ రహదారుల విభాగంతో మాట్లాడి టోల్‌ప్లాజాల వద్ద ప్రత్యేక లైన్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటాం' అని వివరించారు.

**ఏపీలో కూడా..** దసరాకు సొంతూళ్లకు వచ్చి వెళ్లే వారి కోసం ఏపీఎస్ ఆర్టీసీ అదనంగా 6,100 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర నగరాల నుంచి ఏపీకి వెళ్లేవాళ్లు, రాష్ట్రంలో ఓ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లే వారి రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకుంది. పండగకు వచ్చే వారి కోసం ఈ నెల 4 నుంచి 11 వరకు 3,040 బస్సులు, తిరుగు ప్రయాణమయ్యే వారికి ఈ నెల 12 నుంచి 20 వరకు 3,060 బస్సులు నడపనున్నారు. హైదరాబాద్ నుంచి 990, బెంగళూరు నుంచి 275, చెన్నై నుంచి 65 బస్సులు రాకపోకలు సాగించనున్నాయి.

# త్వరలో అంగన్‌వాడీ కేంద్రాల్లో రాగిజావ: మంత్రి సీతక్క

**మానకొండూర్, తిమ్మాపూర్:** రాష్ట్రంలోని 5 లక్షల అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నపూర్ణ ట్రస్టు ద్వారా త్వరలో రాగిజావ అందిస్తామని మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్‌లోని బాలికల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పోషణ ఆరోగ్య జాతర, తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లోని మానసిక వికలాంగుల పాఠశాల వార్షికోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఏళ్ల తరబడి వంటింటికి పరిమితమైన స్త్రీలు ఇప్పుడిప్పుడే బయటకొచ్చి అన్ని రంగాల్లో రాణిస్తుంటే వారిని అవమానపరిచేలా భారాస శ్రేణులు ట్రోలింగ్ చేయడం సబబు కాదని మండిపడ్డారు. భారాస నాయకుల విష ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పి కొట్టాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో విమర్శలకు హద్దు ఉంటుందని, దాన్ని ఎవరూ దాటవద్దని హితవు పలికారు.

# జాతీయ సగటును అధిగమించిన రాష్ట్ర ఐటీ ఎగుమతుల వృద్ధి

## ఇక్కడి అంకురాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

### ఆమ్‌చామ్ ఇండియా టెక్‌స్కేప్ సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు



**రాయదుర్గం:** అనేక సవాళ్లు, సమస్యలకు సరికొత్త పరిష్కారాలతో రాష్ట్రంలో మొగ్గ తొడుగుతున్న అంకురసంస్థలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఈ ఏడాది రాష్ట్ర ఐటీ ఎగుమతుల వృద్ధి జాతీయ సగటును అధిగమించిందని తెలిపారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం టీ హబ్‌లో అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇన్ ఇండియా(ఆమ్‌చామ్ ఇండియా) నగర ఛాప్టర్ ఆధ్వర్యంలో –టెక్– స్కేప్ తెలంగాణ' అంశంపై సోమవారం సదస్సు నిర్వహిం చారు. ఆయన కీలకోపన్యాసం చేస్తూ.. 'రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక చొరవ, వ్యాపార అనుకూల వాతావరణం, ఆవిష్కరణలకు ప్రాధాన్యం నేపథ్యంలో పెట్టుబడులను ఆకర్షించగలిగాం. యువతలో నైపుణ్యాభివృద్ధి, అంకురాలను ప్రోత్సహిస్తున్నందున టెక్ కంపెనీలకు నగరం గమ్యస్థానంగా నిలుస్తోంది. కృత్రిమ మేధ(ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), బ్లాక్‌చైన్ రంగాల పురోగతి రాష్ట్రంలో సాధ్యమైంది. ఫిన్‌టెక్, ఆరోగ్యరంగం, విద్యారంగ అంకురాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తున్నారు. సైబర్ సెక్యూరిటీకి అధిక ప్రాధాన్యమిస్తూ ఇందులో అంకురాలను ప్రోత్సహిస్తున్నాం. నగరంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీ నిర్మాణంతో ఈ రంగంలో అగ్రగామిగా నిలవాలనేదే ప్రభుత్వ లక్ష్యం. అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో భాగస్వామ్యాలు నెలకొల్పుకొని వేలమంది విద్యార్థులు, ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ స్కిల్స్‌లో శిక్షణ ఇవ్వనున్నాం' అని మంత్రి వివరించారు. సదస్సులో వివిధ అంశాలపై చర్చాగోష్ఠులు నిర్వహించగా ప్రభుత్వ, పారిశ్రామిక రంగ ప్రముఖులు ప్రసంగించారు.

# విశ్రాంత ఐఏఎస్ అధికారిణి చందనా ఖన్ కన్నుమూత



**జూబ్లీహిల్స్:** విశ్రాంత ఐఏఎస్ అధికారిణి చందనా ఖన్(69) గుండెపోటుతో కన్నుమూశారు. సోమవారం తెల్లవారుజామున గుండెపోటుకు గురైన ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు తెలిపారు. 1979 బ్యాచ్‌కు చెందిన చందనా ఖన్ 2014లో పర్యాటక శాఖలో ప్రత్యేక కార్యదర్శిగా విరమణ పొందారు. ఆమె భర్త అజోయేంద్ర ప్యాల్ సైతం విశ్రాంత ఐఏఎస్ అధికారి కాగా.. కుమారుడు అంజన్ ప్యాల్ వైద్యుడిగా కొనసాగుతున్నారు. ఐఏఎస్‌కు ముందు ఆమె కొంతకాలం అధ్యాపకురాలిగా పనిచేశారు. ఐఏఎస్‌గా ఎంపికైన అనంతరం ఆమెకు చిన్ననాటి నుంచి ఇష్టమున్న కవిత్వం, చిన్న కథలను రాయడాన్ని కొనసాగించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలోనూ పర్యాటకాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. చందనా ఖన్ మృతి విషయం తెలుసుకున్న పలువురు విశ్రాంత ఐఏఎస్ అధికారులు సోమవారం ప్రశాసన్‌నగర్‌లోని నివాసానికి వచ్చి ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు పూర్తిచేశారు. చందనా ఖన్‌కు హైదరాబాద్ కళలు, కళాకారులపై ఎక్కువ మక్కువ. ఆమె నగరాన్ని సంస్కృతుల సమ్మేళనంగా వర్ణించేవారు.

# గుడ్డిగా యంత్రాలను పంపుతారా..

మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్ 15న లేఖ రాస్తూ 15 రోజుల గడువు కోరారని, ఏప్రిల్ 18న వివరణ ఇచ్చారని.. దాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని నిలదీశారు. 48 గంటల్లో భవనాన్ని ఖాళీ చేయాలని ఏప్రిల్ 20న నోటీసు ఇచ్చినపుడు 48 గంటల సమయమూ ఇవ్వకుండానే ఆదివారం కూల్చివేతలు ఎలా చేపడతారన్నారు. ఆదివారం సెలవు అయినపుడు కుటుంబంతో గడపకుండా కూల్చివేతలకు వెళ్లాల్సిన అవసరం ఏముందన్నారు. శని, ఆదివారాల్లో కూల్చివేతలు చేపట్టరాదన్న ఉత్తర్వులను పట్టించుకోరా? అసలు కోర్టు ఉత్తర్వులను చదివారా? అని ప్రశ్నించారు. అన్ని రకాలుగా స్టేలున్నపుడు.. వాటిని తొలగించకముందే మీరెలా చర్యలు తీసుకుంటారన్నారు. 'అన్ని నోటీసులు ఒకేరోజు ఇచ్చి చర్యలు చేపడతారా? ఇదేనా మీకు తెలిసిన చట్టం? ఇన్ని ఉల్లంఘనలకు ఎందుకు పాల్పడాల్సి వచ్చింద'ని నిలదీశారు. 'నిబంధనలకు విరుద్ధంగా వెళ్లాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారా? అలాగైతే చెప్పండి.. ఆయన్ని పిలిపించి వివరణ అడుగుతా'మన్నారు.

**గుడ్డిగా యంత్రాలను పంపుతారా..**

తహసీల్దార్ లేఖ రాస్తే నిబంధనలను పరిశీలించకుండా గుడ్డిగా యంత్రాలను పంపేస్తారా.. చార్మినార్, హైకోర్టు భవనాలను కూల్చివేయడానికి కూడా యంత్రాలను పంపిస్తారా? అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. పంపబోమని ఆయన చెప్పగా హైకోర్టు, చార్మినార్‌లను కూల్చివేయడానికి యంత్రాలను పంపని మీరు.. మిగిలిన వారి విషయంలో అనుసరించిన విధానాన్ని పరిశీలించరా అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ మంచి కార్యక్రమమని, అయితే అనుసరించే విధానం ఇది కాదన్నారు. 'ఆదివారం కూల్చివేతలు చేపట్టరాదన్న విషయం ఉన్నతాధికారిగా మీకు తెలియదా' అంటూ నిలదీశారు. ఈ దశలో కమిషనర్ జోక్యం చేసుకుంటూ.. తమది కోఆర్డినేటింగ్ ఏజెన్సీ మాత్రమేనని, తహసీల్దార్ లేఖ రాయడంతో మనుషులు, యంత్రాలను పంపామని చెప్పారు. 5 నెలలు ఆగినవారు.. రెండు రోజులు ఆగకుండా కూల్చివేస్తారా? ఇది సబబేనా అని రంగనాథ్‌ను న్యాయమూర్తి అడిగారు. మీడియా సమావేశాలు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఓ కేసులో తనను ఆందోళనకు గురిచేశారని ఓ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారని, దాని వివరాలను సమర్పించాలని ఆయనను ఆదేశించామన్నారు. హైడ్రా పనితీరు సంతృప్తికరంగా లేదని, ఇలాగైతే జీవో 99 అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందన్నారు. కూల్చివేతలపై తప్ప జీవోలోని ఇతర విధులపై దృష్టి సారించడం లేదన్నారు. కమిషనర్ సమాధానమిస్తూ 70 శాతం చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని, హైదరాబాద్ నగరంలో 2,500 దాకా చెరువులున్నాయని, వాటినైనా పరిరక్షించాలన్నదే లక్ష్యమని తెలిపారు. న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ ఎన్ని చెరువులకు ఎఫ్‌టీఎల్ ధ్రువీకరించి నోటిఫికేషన్ జారీ చేశారని ప్రశ్నించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ గుర్తించిన తర్వాత చర్యలు చేపట్టాలని గత, ప్రస్తుత ప్రభుత్వ న్యాయవాదులను ఆదేశించినా.. ఇప్పటివరకు ఒక్క చెరువుకూ ఎఫ్‌టీఎల్ నిర్ధారించలేదన్నారు. చెరువుల్లో ఆక్రమణలను తొలగించరాదని, అక్రమ నిర్మాణాలను కూల్చివేయరాదని తాము చెప్పడం లేదని.. నిబంధనల ప్రకారం చేయాలనే చెబుతున్నామన్నారు. ఇదే అమీన్‌పూర్‌లో అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను కూల్చివేసి నివేదిక సమర్పించాలంటూ 45 రోజులు గడువు ఇచ్చామన్నారు. ప్రస్తుతానికి అమీన్‌పూర్‌లోని సర్వే నం.164లోని స్థలంపై యథాతథ స్థితి కొనసాగించాలని ఇరుపక్షాలను ఆదేశించారు. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని తహసీల్దార్, హైడ్రా కమిషనర్లను ఆదేశిస్తూ విచారణను అక్టోబరు 15కు వాయిదా వేశారు. తదుపరి విచారణకు వారు హాజరు కావాల్సిన అవసరం లేదని తెలిపారు. శని, ఆదివారాల తోపాటు సూర్యాస్తమయం తర్వాత కూల్చివేతలు ఉండరాదని ఈ హైకోర్టు తీర్పు ఉన్నా ఎలా ఉల్లంఘిస్తారు? జైలుకు పంపితే తెలుస్తుంది. ఉరి వేసేముందు కూడా చివరి కోరిక ఏమిటని అడుగుతారు. ఇది సహజ న్యాయసూత్రం. అది కూడా పాటించరా? నోటీసులకు ఇచ్చిన వివరణ పరిశీలించరా? కోర్టు ఉత్తర్వులనూ పట్టించుకోరా? స్టే ఉన్నా ఎలా చర్యలు చేపడతారు?

**తహసీల్దార్ లేఖ రాస్తే నిబంధనను పట్టించుకోకుండా మనుషులు, యంత్రాలను పంపి కూల్చివేతలు చేపడతారా? చార్మినార్ తహసీల్దార్ లేఖ రాస్తే చార్మినార్, హైకోర్టు భవనాలను కూల్చివేయడానికి కూడా యంత్రాలను పంపిస్తారా? చెరువుల పరిరక్షణ లక్ష్యం అభినందనీయం. అలాగని రాత్రికి రాత్రే పరిస్థితుల్లో మార్పు సాధ్యమా? - హైకోర్టు**

# మీ మేనిఫెస్టోల్లో పెట్టలేదా?

మొదటి పేజీ తరువాయి

ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్నారని మహేశ్‌కు మార్ విమర్శించారు. సోషల్‌మీడియా కోసం బీఆర్ ఎస్ వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోందని ఆరోపించారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సైబర్‌క్రైమ్ అధికారులను కోరామన్నారు. హైదరాబాద్ అభి వృద్ధి అంటే ప్రగతి భవన్, జన్వాడ ఫామ్‌హౌజ్‌ల చుట్టూ కాదని, చార్మినార్, మూసీలో జరగాలని అన్నారు. గత పదేళ్లలో 1,500 చెరువులు కబ్జాకు గురయ్యాయని ఇందులో 80 శాతం రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు చేసినవేనని ఆరోపించారు. హైదరాబాద్‌ను బీఆర్ఎస్, బీజేపీ నేతలు కబళించారని, ఈ భూబకాసురులే తమ టార్గెట్ అని, పేద ప్రజలు కాదని స్పష్టంచేశారు. సమయం వచ్చినప్పుడు ఈ భూబకాసురుల పేర్లు బయటకు వస్తాయని, వారు వెళ్లే జైలు పేరు కూడా తెలుస్తుందని మహేశ్‌గౌడ్ వ్యాఖ్యానించారు. హైడ్రాతో భయభ్రాంతులకు గురవుతున్నది బీఆర్ఎస్ నేతలే తప్ప సామాన్య ప్రజలు కాదని అన్నారు.

**తలో దిక్కు దోచుకున్నారు**

రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ మల్లన్నసాగర్ కట్టేందుకు సీఆర్పీఎఫ్ జవాన్లతో కొట్టించి మరీ ప్రజలను ఖాళీ చేయించిందని మహేశ్‌గౌడ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పదేళ్ల అరాచకాలను ప్రజలు మర్చిపోలేదని, తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు తలోదిక్కు దోచుకున్న విషయాన్ని గమనించిన తర్వాతే పార్లమెంటు ఎన్నిక ల్లోనూ ఆ పార్టీకి సున్నా సీట్లు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇక, బీజేపీ నేతల్లో ప్రజానాయకులు ఎవరున్నారని మహేశ్‌గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ కంటే రైతు మోసగాడు ఎవరుంటారని ప్రశ్నించారు. మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ చేసిన ట్రోలింగ్‌లతో పద్మశాలీల గుండెలు పగిలిపోతున్నాయని మహేశ్‌గౌడ్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల క్రితం పెట్టిన ఆ పోస్టింగ్‌పై కేటీఆర్, హరీశ్‌రావులు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అసలు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఎక్కడున్నాడో చెప్పాలని మహేశ్‌గౌడ్ దుయ్యబట్టారు. సమావేశంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ట్రోలింగ్‌పై మంత్రి కొండా సురేఖ కంటతడి.. కేటీఆర్‌కు సీతక్క వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

చెడగొట్టిందే మీ చెల్లి" అంటూ సురేఖ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.. ఈ విషయం తెలిసి.. రఘునందన్ ఫోన్ చేశారు. అక్కా.. క్షమించు కాళ్లు మొక్కుతా అన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా నన్ను అక్కా అని.. నా భర్తను బావా అని పిలుస్తారు.అలాంటిది మానసిక వేదనతో మా కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు.ఇకపై ట్రోలింగ్ చేస్తే ఊరుకునేది లేదు. ఏదో ఒకరోజు ప్రజలూ తిరగబడుతారు అని కొండా సురేఖ హెచ్చరించారు. ఇక.. సహచర మంత్రి కొండా సురేఖకు మరో మంత్రి సీతక్క బాసటగా నిలిచారు. కేటీఆర్ సహా బీఆర్ఎస్ శ్రేణుల్ని ఆమె హెచ్చరించారు. "బీఆర్ఎస్ కు మహిళలు అంటే చులకన, అందుకే ట్రోల్ చేస్తారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు రికార్డ్ డాన్సులు చేసుకోండి అని వ్యాఖ్యానించిన దుర్మార్గులున్న పార్టీ బీఆర్ఎస్. నా సోదరమైన మంత్రితో మాట్లాడుతున్న సందర్భాన్ని కూడా మార్ఫింగ్ చేసి దుర్మార్గంగా వ్యవహరించారు. "మహిళా మంత్రులను, మహిళా నేతలను వెంటపడి మరీ బీఆర్ఎస్ సోషల్ మీడియా వేధిస్తోంది. సీఎం కుటుంబాన్ని కూడా వదలడం లేదు. రాజకీయాల్లో, ప్రజా జీవితంలో క్రియాశీలకంగా పనిచేసే వాళ్లను లక్ష్యంగా చేసుకుని బురద జల్లుతున్నారు. బీఆర్ఎస్ నేతల ఇళ్లలోనూ మహిళలు ఉన్నారు. వాళ్లేం చేశారో.. దేశం ?మొత్తానికి తెలుసు. అయినా సభ్యత కాదనే మేం నోళ్లు విప్పడం లేదు. మహిళలు రాజకీయాల్లో ఉండాలా? వద్దా? బీఆర్ఎస్ స్పష్టం చేయాలి. ఎన్నో కష్ట నష్టాలు అధిగమించి రాజకీయాల్లో ఎదిగిన మహిళా నేతలపై తప్పుడు ప్రచారాలా?. ఇది మీ ఫ్యూడల్ మెంటాలిటికి, పితృస్వామ్య భావజాలానికి నిదర్శనం. ఆడ కూతుర్లను అత్యంత అవమానకరంగా ట్రోల్ చేసి వారిని వేయ్యేండ్లు వెనక్కు నెడుతున్నారు. మళ్లి దొరల రాజ్యం తేవాలన్న తలంపుతోనే సోషల్ మీడియా ద్వారా మహిళా నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారు. మొన్న మేయర్ విజయ లక్ష్మీ, నిన్న నాపై,నేడు కొండా సురేఖపై తప్పుడు ప్రచారం చేస్తూ మహిళా నాయకత్వాన్ని వెనక్కు నెడుతోంది బీఆర్ఎస్. మహిళా నేతలపై ఈ రకంగా దుష్ప్రచారం చేస్తే మహిళలు రాజకీయాల్లోకి రాగలుగుతారా?. బీఆర్ఎస్ నేతలు దుర్మార్గపు ఆలోచనలు మానుకుని బుద్ది తెచ్చుకోండి. తక్షణమే క్షమాపణలు చెప్పి.. తమ సోషల్ మీడియా విభాగాలను కట్టడి చేయాలి అని సీతక్క హెచ్చరించారు.

# మూసీ ప్రాజెక్టు కాంగ్రెస్‌కు రిజర్వు బ్యాంకు

మొదటి పేజీ తరువాయి

మాకు తెలుసు. చట్టబద్దంగా అనుమతులు పొందిన వారిని కూడా ఆక్రమణదారులుగా కాంగ్రెస్ ప్రచారం చేయిస్తోంది. నాలాల మీద నిర్మించిన హైడ్రా, జీహెచ్‌ఎంసీ భవనాలు కూల్చకుండా పేదల ఇళ్ల మీదకు బుల్డోజర్లు పంపిస్తున్నారు. కేసీఆర్ ఆనవాళ్ల లేకుండా చేసేందుకు సచివాలయాన్ని కూడా సీఎం రేవంత్ కూల్చివేస్తారేమో? రేవంత్‌ను ప్రజలు తిడుతున్న తిట్లు గతంలో ఎప్పుడూ నేను వినలేదు. రేవంత్ మీడియాకు ముఖం చాటేసి మంత్రులకు బదులు గా అధికారులను ముందు పెట్టి రాజకీయాలు చేస్తున్నాడు. ఢిల్లీ పార్టీలను ఎప్పుడు గెలిపించినా గల్లీల్లో ప్రజల ఆక్రందనలు ఇలాగే ఉంటాయి. మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లు కూల్చిన తర్వాతే పేదల మీదకు రావాలి. చిత్తశుద్ధి ఉంటే కొడంగల్‌లోని తన ఇంటితోపాటు హైదరాబాద్‌లో తన సోదరుడు ఇంటిని కూడా రేవంత్ కూల్చివేయాలి. బాధితులకు భరోసా ఇచ్చేందుకు మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటిస్తాం. బుల్డోజర్లకు మేము అడ్డుగా నిలబడతాం. అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం' కేటీఆర్ అన్నారు.

**మీ సోదరుడి ఇంటిని కూల్చండి**

కేటీఆర్ అత్తాపూర్ డివిజన్‌లోని మూసీ పరివాహక ప్రాంతంలోని లక్ష్మీనగర్ పార్కులో నిర్వాసితులను కలిసి వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. గృహ నిర్మాణాలు చేసుకున్నందుకు ప్రభుత్వం నుంచి అన్ని రకా ల పర్మిషన్లు పొందుతూ రూ.లక్షలు బ్యాంకుల ద్వా రా అప్పుగా తీసుకుని ఇళ్లు కట్టుకుంటే ఎలా కూలుస్తారని నిలదీశారు. పర్మిషన్ ఇచ్చిన అధికారులను వదిలేసి సామాన్య ప్రజలపై ప్రతాపం చూపడం సరికాదన్నారు. దుర్గంచెరువు బఫర్ జోన్ ప్రాంతంలో వివేక్, కేవీపీ లాంటి వారి ఇళ్లతోపాటు మీ సోద రుడు తిరుపతిరెడ్డి ఇంటిని బుల్డోజర్లతో నేలమట్టం చేయాలన్నారు.

# నిరంకుశ పాలనకు ప్రతీక బుల్డోజర్

మొదటి పేజీ తరువాయి


క్రూరత్వానికి ప్రతిరూపంగా మారింది. అడుగడుగునా చట్టాలను తుంగలో తొక్కుతూ, సహజ న్యాయ సూత్రాలను కాలరాస్తూ మీ పార్టీ ముఖ్యమంత్రి పాలన కొనసాగుతోంది. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, గుజరాత్, అస్సాం, మహారాష్ట్రలో పేదలు, మధ్య తరగతి ప్రజలపై బీజేపీ బుల్డోజర్లను ప్రయోగించిన రీతిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణలో అదే దారిలో నడుస్తోంది. బుల్డోజర్ కూల్చివేతలపై సుప్రీం ఆదేశాలు ఉన్నా సర్వేలు, సరైన విధానాలు అనుసరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై విరుచుకుపడుతోంది. రాజ్యాంగంలో పొందుపరిచిన సహజ న్యాయ సూత్రాలు, చట్టాలను గౌరవించే విధంగా మీ ముఖ్యమంత్రికి సలహా ఇచ్చి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి'అని రాహుల్‌కు రాసిన లేఖలో కోరారు.

**క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా**

ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లుతూ వికృత రాజకీయాలకు తెరలేపిందని హరీశ్ రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారాన్ని ఆశ్రయిస్తోందన్నారు. తనకు గోల్కొండ కోట, చార్మినార్‌లోనూ వాటాలు ఉన్నాయనే రీతిలో కాంగ్రెస్ ప్రచారం చేస్తోందన్నారు. అబద్ధపు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. పశు వైద్య సంచార వాహన సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, 1962 అంబులెన్స్ సేవల సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదన్నారు. మూగజీవాల వద్దకు పశు వైద్య సిబ్బంది వెళ్లి తక్షణ సేవలు అందించేందుకు కేసీఆర్ ప్రారంభించిన కార్యక్రమం దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందని చెప్పారు. వాహన డ్రైవర్, డాక్టర్, ఇతర సిబ్బందికి వేతనాలు అందక కుటుంబపోషణ భారంగా మారిందన్నారు.

# 30% అధికంగా వర్షాలు

## ముగిసిన వానాకాలం



వానాకాలం ముగిసింది. రాష్ట్రంలో నాలుగు నెలల (జూన్ నుంచి సెప్టెంబరు) కాలంలో 30 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. ఈ ఏడాది ముందుగానే తొలకరి రాష్ట్రంలోకి ప్రవేశించింది. భారీ వర్షాలకు కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగాయి. పలుమార్లు జలాశయాల గేట్లు తెరుచుకున్నాయి. చెరువులు, కుంటలు నిండటంతో భూగర్భ జలాలు పైకి వచ్చాయి. వానాకాలంలో రాష్ట్ర సాధారణ వర్షపాతం 738.7 మి.మీ.కుగాను 962.6 మి.మీ. నమోదయింది. ఆగస్టులో మాత్రం స్వల్పంగా (3 శాతం) లోటు వర్షపాతం నమోద యింది. ఆగస్టు చివరి వారం, సెప్టెంబరు నెల మొదట్లో కురి సిన అత్యంత భారీ వర్షాలు చాలా జిల్లాల్లో లోటును భర్తీ చేశాయి.

**100 మండలాల్లో 60 శాతం అధికం..**

రాష్ట్రంలోని 5 జిల్లాల పరిధిలోని 100 మండలాల్లో అత్యధికంగా (60 శాతానికి మించి), 20 జిల్లాల పరిధిలోని 291 మండలాల్లో అధికంగా (20 నుంచి 59 శాతం) 8 జిల్లాల పరిధిలోని 216 మండలాల్లో సాధారణం (o/–19), 5 మండలాల్లో లోటు వర్షపాతం నమోదయింది. ఎక్కువగా నారాయణపేట జిల్లాలో 94 శాతం, అతి తక్కువగా మంచిర్యాల జిల్లాలో 6 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. ప్రస్తుతం దేశం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ కొనసాగుతోంది. తిరోగమనంలో భాగంగా అక్టోబరు రెండో వారం వరకు రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.

# అబిడ్స్ రాయల్టన్ హోటల్‌లో ఘనంగా ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్, 50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలు

అబిడ్స్ : సెప్టెంబర్ 30 ( వాయిస్ టుడే ): 1974లో ప్రారభించిన ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్, 50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలను అబిడ్స్ రాయల్టన్ హెూటల్‌లో ఘనంగా జరుపుకుంది. ఈ వేడుకల్లో ప్రముఖ వైద్యులు , ఆరోగ్య సంరక్షణ నిపుణులతో సహా 350 మంది విశిష్ట అతిథులు హాజరయ్యారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన తో, సాంస్కృతిక నృత్యంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ వేద్ ప్రకాష్ మాట్లాడుతూ... 1974 లో అందుబాటులో ఉండే, అధిక నాణ్యత ఆర్థోపెడిక్ కేర్‌ను అందించాలనే లక్ష్యంతో స్థాపించిన ఉదయ్ క్లినిక్ నేడు ఈ స్థాయికి చేరిందన్నారు. ప్రతి పేషేంట్ కు మెరుగైన వైద్యం తో పాటు , అతని సంరక్షణ కు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. హాస్పిటల్ డైరెక్టర్ , స్పైన్ సర్జరీ చీఫ్ డాక్టర్ రాఘవ దత్ ములుకుట్ల మాట్లాడుతూ... ఆసుపత్రిలో ఇన్నోవేషన్ , మెడికల్ ఎక్సలెన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు. "ఉదయ్ ఓమ్నిలో పేషేంట్ లకు అధునాతన వైద్యాన్ని అందిస్తూ , వారి ఆరోగ్యం మెరుగుపడేలా కృషి చేస్తున్నామన్నారు. చీఫ్ జాయింట్ స్పెషలిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఉదయ్ ప్రకాష్ మాట్లాడుతూ... ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్ ఆర్థోపెడిక్ కేర్‌లో, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలలో ట్రయల్‌బ్లేజర్‌గా ముందుందన్నారు. అత్యంత ప్రత్యేకమైన సంరక్షణను అందించడంలో ఆసుపత్రి ఖ్యాతి దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 50 ఏళ్లుగా హాస్పిటల్ లో సేవలు అందిస్తున్న డాక్టర్ లను , సిబ్బందిని సన్మానించారు.





హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ మృతి చెందడంతో చర్లపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కమలమ్మ పార్థీవ దేహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మల్లాపూర్ దేవేందర్ రెడ్డి, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్, బైరి నవీన్ గౌడ్, కాసం మహిపాల్, జంపాల్ రెడ్డి, శివ గౌడ్, చక్రపాణి గౌడ్,రాజేశ్వర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



## ఓయూలో రిఫరెన్స్ మేనేజ్మెంట్ సాఫ్ట్వేర్స్పై వర్క్షాప్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ (హెచ్సీడీసీ), కామర్స్ విభాగం సంయుక్తంగా 'రిఫరెన్స్ 'మేనేజ్మెంట్ సాఫ్ట్వేర్స్'పై ఉచిత వర్క్షాప్ను సోమవారం నిర్వహించారు. కామర్స్ విభాగంలో నిర్వహించిన ఈ వర్క్షాప్కు పరిశోధక విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీవీ రంజని, కోఆర్డినేటర్ డాక్టర్ మురళీధర్రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత పరిశోధన ప్రమాణాలను పాటించాలని సూచించారు. వర్క్షాప్లో నేర్చుకున్న అంశాలను పరిశోధనల్లో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ డీన్ ప్రొఫెసర్ చెన్నప్ప, బీవోఎస్ చైర్మెన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, డాక్టర్ రోహిణి రొండ్ల తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– జిహెచ్ఎంసి కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి ని మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్లలో సిసి రోడ్డు, జిమ్, కమ్యూనిటీ హాల్ , స్మశాన వాటిక, వివిధ సమస్యల గురించి చర్చించడం జరిగింది. వెంటనే కమిషనర్ అమ్రపాలి పెండింగ్ లో వున్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్,బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, ప్రవీణ్ ముదిరాజ్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ప్రజలకు కష్ట కాలంలో అండగా ఉందాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలో ప్రధానంగా ప్రజా సమస్యలపై ప్రతి నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలని, అదేవిధంగా ఎక్కడైనా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉంటే తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. మ ఈ మేరకు హైడ్రా కు సంబంధించి ప్రజల్లో ఒక భయం ఏర్పడిందని, దీనిని తుడిచి పెట్టే బాధ్యత మనపై ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు కూడా ప్రారంభమవుతున్న సందర్భంగా వేడుకలకు ఎక్కడా ఆటంకం కలగకుండా శాంతిభద్రతలను కాపాడుతూ ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి నిత్యం ప్రజా శ్రేయస్సు కోసమే పోరాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ పెండింగ్ పనులను కూడా పూర్తిచేసే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

# క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశంలో అపరిష్కృతంగా ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో గల నెలకొన్న పలు సమస్యలను చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎంఐజీ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, కాలనీ లో అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నారు. ప్రజావసరా దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శించకూడదని, పెండింగ్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని, అవసరమున్న చోట యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు



చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలిపారు. వర్షాల వల్ల దెబ్బ తిన్న రోడ్లను వెంటనే పునరుద్ధరించాలని, కాలనీలలో అసంపూర్తిగా మిగిలిన రోడ్లను త్వరితగతిన వేయాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉంటూ, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలని, అన్ని కాలనీ లను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని, కాలనీ లలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ. రషీద్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, ఆదర్శ్ రెడ్డి, భాస్కర్, నాగమణి, కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ వెంకట్ రావు, వైస్ ప్రసిడెంట్ నారాయణ్ గౌడ్, డైరెక్టర్ నీలకంఠం, సీనియర్ సిటిజన్స్ సత్యనారాయణ, బాగర్డే, భీం రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణయ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## సన్ సిటీలో సీరత్-ఉన్ -నబీ సమావేశం

**సల్లల్లాహు అలైహి వసల్లం విధివిధనలపై అవగాహన.**

**Dr. ముబషీర్ అహ్మద్ సాబ్ సిటీ ప్రెసిడెంట్ JIH**

బండ్లగూడ జాగీర్, సెప్టెంబర్ 30,(వాయిస్ టుడే) :- జమాతే ఇస్లామీ హింద్, రబీ-ఉల్-అవ్వల్ సమావేశం శనివారం సాయంత్రం బండ్లగూడ పరిధిలోని సన్ సిటీ చాంద్ పాషా కాంప్లెక్స్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఇస్లామిక్ బోధనలు మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క జీవితం,నిర్వర్తించబడిన తీరు ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సద్గుణాలను తెలియపరచడం,సత్ప్రవర్తనలను అనుసరించేలా ప్రోత్సహించడం ఈ సభ యొక్క ఉద్దేశ్యం అని అన్నారు.ఈ సమావేశంలో వక్త, డా. ముబాషిర్ అహ్మద్ సాహిబ్ (నాజీమ్ షహర్, జమాతే ఇస్లామీ హింద్ హైదరాబాద్) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క విధి విధానాలను తెలియజేశారు.ప్రవక్త జీవితంలోని ముఖ్యమైన ఘటనలను ప్రజలకు చేసిన సేవ, అనాథల ఆదరణ, పేదలకు సహాయం చేసిన తీరులను వివరించారు.ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృదుత్వం, వివేకంతో ఇస్లాం మతం వైపుకు పిలిచేవారని తన ప్రత్యర్థుల పట్ల కరుణ, సహనం మరియు ప్రేమతో కూడిన వైఖరిని అవలంబించారని పేర్కొన్నారు.



## ప్రజాప్రభుత్వంలో పెరిగిన అభివృద్ధి ఎంతో ఆనందదాయకం

**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్‌హిల్స్‌లో ఆత్మీయ సమావేశంలో పరమేశ్వర్‌రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పెరిగిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా తెలిపారు. రాష్ట్రంలో నడుస్తుంది సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వమన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధినే లక్ష్యంగా పని చేస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ డివిజన్‌లోని ఉప్పల్ హిల్స్‌లో జరిగిన ఆత్మీయ సమావేశానికి పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో వేగం పెరిగిందన్నారు. ప్రతి పనికి రూ.కోట్లల్లో నిధులను రప్పించి పనులను చేపడుతున్నట్టుగా తెలిపారు.అతిత్వరలో ఉప్పల్ హిల్స్ లో 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం తో పాటు పలు అభివ్రుది కార్యక్రమాలు చేపటనున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్,అబ్బయ్య,తోట శ్రీనివాస్ రెడ్డి ,గోవింద్ కుమార్ స్వామి, రామచంద్రర్ ,సత్యనారాయణ చారి, సుధాకర్ రెడ్డి మేడిశెట్టి క్లైమేట్,దినేష్ ,రాజు చారి సతీష్ ,కుమార్ కే రవీందర్ రెడ్డి . సోమేశ కురుమ,శ్రీనివాస్ గౌడ్ ,కావలి వెంకటేష్ యాదవ్, యాదగిరి ,స్వప్న రెడ్డి ,అరుణ ,నిర్మల ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత డ్రైవ్ కార్యక్రమాలను చేపట్టిన బ్యాంక్ ఆఫ్ బరోడా

హిమాయత్ నగర్ : సెప్టెంబర్ 30 ( వాయిస్ టుడే ) "స్వభావ స్వచ్ఛత – సంస్కార స్వచ్ఛత" థీమ్‌తో 'స్వచ్ఛతా హి సేవ' 2024 ప్రచారాన్ని భారత ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ బరోడా దేశవ్యాప్తంగా పరిశుభ్రత డ్రైవ్ ను చేపడుతుందని బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ దేబ దత్త తెలిపారు. ఈ మేరకు హైదర్ గూడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...క్లిష్టమైన మురికి ప్రదేశాలను క్లీన్‌లీనెస్ టార్గెట్ యూనిట్‌లు గా మార్చడం తో పాటు పరిశుభ్రతను ప్రోత్సహించడమే తమ ప్రచారం లక్ష్యం అని పేర్కొన్నారు. పచ్చటి వాతావరణానికి దోహదపడేందుకు మొక్కలు నాటే కార్యక్రమాలను చెపడుతామన్నారు. దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా బ్యాంక్ ఆఫ్ బరోడా సఫాయి మిత్రల కోసం ప్లాంటేషన్ డ్రైవ్‌లు, వాక్‌థాన్‌లు, ఆరోగ్య సంక్షేమ శిబిరాలను దేశవ్యాప్తంగా ఉన్న కార్యాలయాలలోనిర్వహిస్థామన్నారు."శ్రమదాన్ ద్వారా సంపూర్ణ స్వచ్ఛత" పట్ల బ్యాంక్ నిబద్ధతతొ పనిచేస్తుందన్నారు. ఈ ప్రచారంలొ భాగంగా బ్యాంకు దేశం లొ ప్రివెంటివ్ హెల్త్ కేర్ కోసం సింగిల్ విండో హెల్త్, వెల్ఫేర్ క్యాంపుల కోసం "సఫాయి మిత్ర సురక్ష శివిర్" ఏర్పాటు చేస్తోందన్నారు. బ్యాంక్ ముంబైలోని తన కార్పొరేట్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల కోసం ఉచిత ఆరోగ్య తనిఖీ శిబిరాన్ని నిర్వహించిందని వివరించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు లాల్ సింగ్, బీనా వహీద్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సురేంద్ర కుమార్ దీక్షిత్, సిబ్బందితో కలిసి ముంబైలో "స్వభావ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత" ప్రచారాన్ని ప్రారంభించారని తెలిపారు. "సంపూర్ణ స్వచ్ఛత" బ్యాంక్‌కు పారిశుధ్య కార్మికుల సహకారం కోసం గుర్తింపులో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, ముంబై మునిసిపల్ కార్పొరేషన్ బృందాన్ని సత్కరించడం జరిగిందన్నారు. 1908న సర్ మహారాజా సాయాజీరావు గైక్వాడ్ స్థాపించిన బ్యాంక్ ఆఫ్ బరోడా భారతదేశంలోని ప్రముఖ వాణిజ్య బ్యాంకులలో ఒకటిగా ప్రసిద్ధి చెందిందన్నారు.






## కబ్జాలపై ఉక్కు పాదం మోపండి

### సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ లో అడ్డు అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ, కబ్జాలకు పాల్పడుతున్న వారి పైన ఉక్కు పాదం మోపాలని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజు జిహెచ్ఎంసి లో నిర్వహించిన ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కిరణ్ నీ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిబంధనలు తుంగలో తొక్కి అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను, కబ్జాలను కట్టడి చేసి అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా దూద్ బాయ్ ప్రభుత్వ పాఠశాల దారికి అడ్డంగా ప్రహరి గోడ నిర్మించి నిర్మించుకున్న షెడ్డును తొలగించి విద్యార్థులకు రహదారిని ఏర్పాటుకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ అక్రమాలను ఉపేక్షించబోమని తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.



## యాదాద్రి కొండపై అక్టోబర్ 3 నుండి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన అనుబంధ ఆలయం శ్రీ పర్వతవర్ధనీ అమేత రామలింగేశ్వర స్వామి శివాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు 03.10.24 శనివారం నుండి 12.10.24 వరకు ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని. ఆలయ ఈఓ భాస్కరరావు తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 82 ఫిర్యాదులు

కాకినాడ, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. 82 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అర్జీదారుల తో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో అర్జీదారుల సమస్యలు పుష్కరించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎం జె వి భాస్కర రావు, డిటి ఆర్.బి సీఐ ఎస్.గౌరి శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సుధాకర్ యాదవ్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

### పార్టీ కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

అనంత పురం సెప్టెంబర్ 30 వాయిస్ టుడే : సింగనమల మండల కేంద్రంలో నివాసం ఉంటున్న టిడిపి సీనియర్ కార్యకర్త మెండం సుధాకర్ యాదవ్ గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సోమవారం ఎం సుధాకర్ యాదవ్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఎం సుధాకర్ యాదవ్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.సుధాకర్ యాదవ్ మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. మీ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రావణి ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఓయూలో ఘనంగా పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): పీడీఎస్యూ స్వర్ణోత్సవ సభను ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ఠాగూర్ ఆడిటోరియం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అరుణోదయ డప్పు బృందాలు, వేలాది మంది విద్యార్థులు, హోరెత్తే నినాదాలతో చేపట్టిన ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. 'జీనా హైతో మర్నా సీకో, కదం కదం పర్ లడ్నా సీకో' అంటూ జార్జి, జంపాల అమరుల వారసత్వంతో విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా, ఉద్వేగంగా ర్యాలీలో సాగారు. ఠాగూర్ ఆడిటోరియం ముందు విద్యార్థి అమరవీరులకు నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముంబై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జీబీ కొల్సే పాటిల్ మాట్లాడుతూ ఈ దేశాన్ని అనేక సామ్రాజ్యవాద దేశాలు పాలించాయని, ముఖ్యంగా బ్రిటిషర్లు 200 ఏళ్లు దేశాన్ని పాలించి సర్వనాశనం చేశాయని అన్నారు. ఈ స్థితికి కారణం సామ్రాజ్యవాదపు దోపిడీ అని ఆరోపించారు. స్వతంత్ర్య భారతావనిలో సైతం దేశాన్ని ఏలిన పాలకులు కూడా దేశ ప్రజలను దోపిడీ, పీడనలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి, కుల, మతాల పేరుతో దేశాన్ని ధ్వంసం చేశారని వాపోయారు. అగ్రకుల ఆధిపత్యం, బ్రాహ్మణీయ భావజాలాన్ని కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం మరిన్ని దారుణాలకు పూనుకుందని దుయ్యబట్టారు. చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నారని విమర్శించారు. లక్షల కోట్ల బడ్జెట్ను ప్రజలకు కాకుండా సంపన్నులకు పంచుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను పాతరేస్తున్నారని వాపోయారు. నిచ్చనమెట్ల వ్యవస్థను పెంచి




పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటికి వ్యతిరేకంగా పీడీఎస్యూ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో సామాన్య ప్రజానీకానికి విద్య అందకుండా చేస్తున్నారన్నారు. 70 ఏళ్ల తరువాత కూడా విద్యను అందించలేని స్థితి దేశంలో ఉందని చెప్పారు. ఉన్నత విద్యను చదివేందుకు వస్తున్న బహుజనులకు విద్యను అందకుండా చేసేందుకు పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని, వర్సిటీలలో వేలాది ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉంచారని గుర్తు చేశారు. ఇన్ని ఖాళీలతో ఎలా విద్యను అందిస్తారని ప్రశ్నించారు. సమానమైన, ఉచిత, నాణ్యమైన విద్య కోసం పీడీఎస్యూ పోరాడాలని సూచించారు. పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్క్రిన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ప్రొఫెసర్ ఖాసిం, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ కొండ నాగేశ్వరరావు, డాక్టర్ అనురాధ, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, హన్మేష్, ఎస్ఎల్ పద్మ, అనిల్, ప్రవీణ్, తుల రాజేందర్, ఆవుల అశోక్, ప్రదీప్, జూపాక శ్రీనివాస్, రాము, రవికుమార్, శిరోమణి, ప్రియం, పీడీఎస్‌రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, నాయకులు అనిల్, నరసింహారావు, పృథ్వీ, నరేందర్, భాస్కర్, అఖిల్, ప్రవీణ్, సాయికుమార్, సురేశ్, వెంకటేష్, రాకేశ్, తిరుపతి, అజయ్, గణేశ్, అనిల్, కావ్య, నవీన్, నరేశ్, హరీశ్ పాల్గొన్నారు.



## కూనంనేని సమక్షంలో 60 కుటుంబాలు సిపిఐలో చేరిక

### గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

### కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్మిదేవిపల్లి మండల పరిధిలోని జయశంకర్ కాలనీకి చెందిన ప్రజలు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. లోతువాగు గ్రామపంచాయతీలోని మారుమూల జయశంకర్ కాలనీని సోమవారం ఆయన సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. గ్రామ సందర్శన సందర్భంగా భూక్యా పార్వతి, శ్యామల విజయలక్ష్మి, ఎడ్ల శ్రీనివాస్, మల్లాది పుల్లయ్య, రావుల నర్సయ్య, కురసం కుమార్, ఎరువు ఎర్రయ్య తదితరుల నేతృత్వంలో కాలనీకి చెందిన 60 కుటుంబాలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరాయి. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ గతపాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలపై ప్రత్యేక ద్రుష్టి సారించి వారికి కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి త్రాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ కావాల్సిన నిధులను వివిధ పథకాల్లో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. జయశంకర్ కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస రావు, మండల నాయకులు లగడపాటి రమేష్, మిర్యాల రాము, ఇర్ప ఎర్రయ్య, కళ్లెం పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## కడుపులో నుంచి 15 కేజీల నీటి గడ్డల తొలగింపు

### సర్జరీ చేసిన ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు

భద్రాచలం, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే) భద్రాచలం లోని నిఖిత హాస్పిటల్ లో కుంజా రత్తమ్మ అనే మహిళ కడుపు లో నుంచి 15 కేజీల నీటి గడ్డల ను సర్జరీ ద్వారా తొలగించారు. స్థానిక నిఖిత హాస్పిటల్ అధినేత, ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు సోమవారం మహిళ కు సర్జరీ చేసి నీటి గడ్డలను తొలగించి ఆమె ప్రాణాలు కాపాడారు. కూనవరం మండలం, జగ్గవరం గ్రామానికి చెందిన కుంజా రత్తమ్మ అనే మహిళ తీవ్రమైన కడుపునొప్పితో ప్రాణాపాయ స్థితి లో నిఖిత హాస్పిటల్లో చేరారు. స్కానింగ్ చేస్తే 15 కేజీల నీటి గడ్డలు ఉన్నాయని ఆపరేషన్ చేసి వాటిని తొలగించాలని వైద్యులు చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు విషయం తెలియజేయగా ఆయన ఆపరేషన్ చేసి 15 కేజీల నీటి గడ్డలను తొలగించారు. గంటన్నర సమయం కేటాయించి ప్రాణానికి ఎటువంటి ప్రమాదం జరగకుండా వాటిని బయటికి తీశారు. వెంటనే స్పందించి ఆపరేషన్ చేసి తొలగించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి, హాస్పిటల్ సిబ్బంది కి రత్నమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## టెండర్ దారుల అభియోగాలతో టెండర్ రద్దు

### సీల్డ్ కవర్ ప్రక్రియ లేకుండా లాటరీ పద్ధతిలో మార్పులు

### త్వరలోనే డైట్ టెండర్ ప్రక్రియ పూర్తిచేసేందుకు రెండు రోజులు గడువు

### జిల్లా సూపరిడెంట్ రంగారావు




వాయిస్ టుడే ప్రతినిధి వనపర్తి : ప్రతి ఏడాది నిర్వహించే డైట్ కాంట్రాక్టర్లు గడువు ముగియడంతో ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సూపరిడెంట్ ఆదేశాలతో టెండర్ నోటీస్ ప్రక్రియ విడుదల చేయడంతో టెండర్ ప్రక్రియకు 12 టెండర్ దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే స్కూటీలో 8 మందిని టెండర్దారులను తొలగించగా మిగిలిన నలుగురితో టెండర్ ప్రక్రియ నిర్మించాలని ఉన్నతాధికారులు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సూపరిడెంట్ కి ఆదేశించారు. అయితే సోమవారం నిర్వహించాల్సిన డైట్ కాంట్రాక్టర్లు లు అభియోగాలతో ఆరోపించడంతో వారి ఆరోపణను స్వీకరించిన జిల్లా ఉన్నతాధికారులు సిల్ట్ కవర్ పద్ధతి కాకుండా లాటరీ పద్ధతిలో తీయాలని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే డైట్ ఎండర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు మరో రెండు రోజులు గడువు కావచ్చు అన్నట్లు అధికారులు అంచన వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రసాద్ సోమవారం నిర్వహించాల్సిన డైట్ టెండర్ ప్రక్రియ రద్దు చేసినట్లు విశ్వసనీయత సమాచారం.



## స్వచ్ఛతా హీ సేవా మనందరి సమిష్టి బాధ్యత

### రాష్ట్ర పర్యటక మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) దేశ రాష్ట్ర వ్యాప్తంగా పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం దిగ్విజయమైందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన "స్వచ్ఛతా హీ సేవ -2024" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. 21,000 మందితో ఏర్పాటు చేసిన మానవహారం కార్యక్రమం ప్రజల్లో చైతన్యం నింపిందన్నారు. వేలాది మందితో నిర్వహించిన ర్యాలీ ప్రతి ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం జాతిపిత మహాత్మాగాంధీ 151 వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో, అన్ని పట్టణాల్లో నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రజలంతా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ స్వచ్ఛత ను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అదే విధంగా శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. కలెక్టరు పి ప్రశాంతి మాట్లాడుతూ, స్వచ్ఛత హి కార్యక్రమం తో పాటుగా, విజన్ 2047 కి ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ వంతుగా అమూల్యమైన సూచనలు సలహాలు ఇవ్వడం ద్వారా రాష్ట్ర దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శానిటరీ సిబ్బంది, యువతతో కూడి రికార్డు స్థాయిలో మానవ హారం కోసం పిలుపు ఇచ్చామన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున స్వచ్ఛంధం గా స్పందన రావడం ఆనందంగా ఉందన్నారు.

# పిల్లలకు సరియైన పోషక ఆహారాలు అందించాలి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 30: జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లోని ముదిరాజ్ భవనంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమాలు నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పాల్గొని పిల్లలకు అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం చేయించరు ఈ కార్యక్రమన్ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి హైమావతి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు నెల రోజుల పాటు నిర్వహించడమైనది.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లులు పిల్లలందరికీ సరైన పోషకాహారం అందించాలని, వారికి మంచి ఎదుగుదలను అందించాలని, మూడు సంవత్సరాల పిల్లలని అంగన్వాడి సెంటర్ల కి ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కోసం పంపించాలని అన్నారు. అంగన్వాడి సెంటర్ల ని ఆధునికరించుతున్న క్రమంలో ప్రజలు అందులో భాగస్వాములై వాటికి తోడ్పాటు ను అందిస్తూ ప్రభుత్వ పథకాలను వినియోగించు కోవాలని కోరారు. పిల్లలకి శారీరక మానసిక ఎదుగుదల ఎంతో ముఖ్యమని అని అంగన్వాడీలో కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు శిక్షణ తీసుకొని ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున తల్లిదండ్రులందరూ కూడా అంగన్వాడీ సెంటర్లకి తమ పిల్లల్ని పంపించాల్సిందిగా కోరారు.

పోషణ మాసాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఇప్పటివరకు 39,816 వేల కార్యక్రమాలను, నాలుగు లక్షల 80 వేల మందితో 919 అంగన్వాడీ సెంటర్లలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కార్తీక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు భైర బోయిన ఉమా దామోదర్ , గుండు చందన పూర్ణచందర్ , పోశాల పద్మ స్వామి , పల్లం పద్మా రవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు వరంగల్ సిడిపిఓ పి.విద్య , వర్ధన్నపేట సిడిపిఓ యం.డేబోరా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏసిడిపిఓ హేమలత, ఖిలా వరంగల్ సెక్టార్ సూపర్వైజర్ బి కళ్యాణి , జిల్లా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు లబ్ధిదారులు బాలింతలు, ఆరు నెలలు నిండిన పిల్లలు, మూడు సంవత్సరాలు దాటిన పిల్లలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మహిళ జూనియర్ కాలేజీని సందర్శించిన రావు పద్మారెడ్డి

వాయిస్ టుడే, హనుమకొండ: వడ్డేపల్లి ప్రభుత్వ మహిళ జూనియర్ కాలేజీలో పలు సమస్యలు ఉన్నాయని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డికి పలువురు తెలియజేయగా సోమవారం బిజెపి నాయకులతో కలసి రావు పద్మారెడ్డి కాలేజీ ని సందర్శించారు. ప్రిన్సిపాల్ తో పలు సమస్యలపై మాట్లాడిన రావు పద్మ కాలేజీలో అధ్యాపకుల పోస్టులు ఖాళీలను అడిగి తెలుసుకున్నారు. అమ్మాయిలకు కనీస సౌకర్యాలు కరువు అయ్యాయని, వెంటనే సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. అమ్మాయిలకు కనీసం టాయిలెట్స్ కి డోర్లు కూడా లేకపోవడం శోచనీయం అని రావు పద్మారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పర్యటనలో బిజెపి నాయకులు జన్ను మధు, రోకుల సతీష్, మహేందర్ పటేల్, అమృత రావు, చింతలపాణి అమరేందర్ రెడ్డి, శివరాం, కటకం రాజేష్, తదితరులు ఉన్నారు.

## కోర్టు డ్యూటీ ఆఫీసర్లను అభినందించిన ఏ సి పి శ్రీనివాస్ జీ



హుజూరాబాద్ సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో గల 2136 కేసులను లోక్ అదాలత్ లో పరిష్కారానికి కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రెండువేల పైచిలుకు కేసులను సంబంధిత వ్యక్తులతో మాట్లాడి లోక్ అదాలత్ కు వారిని తీసుకువెళ్లి ఆ కేసుల పరిష్కారానికి పోలీసులు తమ మీద బాధ్యత వేసుకొని పనిచేశారన్నారు. సిడిఓ ల పనితీరు బేష్ అని కితాబిచ్చారు. ఇదే పనితీరును పోలీసులు శాంతి భద్రతల విషయంలో కూడా ఉండాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడేదే లేదని, వాటికి భంగం కలిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐ వరగంటి రవి, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, సిహెచ్ తిరుపతి, తోట తిరుపతి తో పాటు కోర్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు ఆశించాలని కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆకాంక్షించారు. రెండుసార్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మండల నాయకుడు మకు శ్రీనివాస్ రెడ్డి, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరంమఠం శివప్రసాద్, నాయకులు పెనుకుల తిరుపతి, బెజ్జంకి రాంబాబు,మాజీ సర్పంచులు కానుగంటి భూమిరెడ్డి, బెజ్జంకి లక్ష్మణ్, సన్నిల్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, అన్నాడు మల్లికార్జున్ రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, దేశిని రాజయ్య, నాగెల్లి రాజిరెడ్డి, ఎండి సర్వర్ పాషా, పెసరి మొగిలి, బొట్ల రవి, బోయిని శంకర్, నిలుగొండ దశరథం, పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసు అధికారులను సన్మానించి వీడ్కోలు పలికిన కరీంనగర్ అడిషనల్ డీసీపీ

కరీంనగర్ సెప్టెంబర్ 30(వాయిస్ టుడే)కరీంనగర్ కమీషనరేట్లో పనిచేస్తూ పదవీకాలం ముగిసిన పోలీస్ అధికారులను అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మి నారాయణ సన్మానించి వీడ్కోలు పలికారు. ముగ్గురు ఏఎస్సైలు, మహమ్మద్ యూసఫ్ షరీఫ్, బి. మల్లయ్య, యం. లక్ష్మయ్య పదవీ విరమణ పొందగా వారిని సత్కరించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు.






## పదవి విరమణ కొలమానం కాదు

### బి ఎస్ ఎన్ ఎల్, ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ : చంద్రమౌళి

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 30: శివనగర్ కు చెందిన బి ఎస్ ఎన్ ఎల్,ఉద్యోగి పెండెం సంజీవ్ జూనియర్ ఇంజనీర్ గా పదవీవిరమణ పొందిన సందర్భంగా,శివనగర్ లోని వేడుకల మందిరంలో అయన కు సన్మాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి మాట్లాడుతూ,పదవి విరమణ వయసు కు మాత్రమే అని మనసుకు కాదు అని అన్నారు. ఈ సందర్బంగా సంజీవ్ సేవలను ,అంకిత భావాన్ని అయన కొనియాడారు. డి జి ఎం.విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, 42సంవత్సరాలు, సీనియారిటీ,తో బీ ఎస్ ఎన్ ఎల్ లో పనిచేయటం గొప్పగా వుందని,యూనియన్ నేతగా ,అధ్యక్షులుగా పని చేయటం సంజీవకు మాత్రమే చెల్లిందని అన్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ను ,గజమలతో,ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో, ఏ జి ఎం,కిషన్,ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు,జులపల్లి సంపత్ రావు,బి శ్రీనివాస్,రామ్మోహన్,రాజేందర్,కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్, పోప నాయకులు మాటేటి అశోక్ కుమార్ ,సంతోష్ శ్రీధర్, సతీష్ పాల్గొన్నారు.



## బడిలో బతుకమ్మ పండుగ

### చదువుల్లో, ఆటల్లో, క్రమశిక్షణలో దూసుకుపోతున్న ఏకశిలా ప్రాథమిక ఉన్నత పాఠశాల...

దంతాలపల్లి సెప్టెంబర్30(వాయిస్ టుడే):- దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో ఏకశిలా ప్రాథమికోన్నత పాఠశాలలో ఏ పండుగైనా ఒక కొత్త రీతిలో విద్యార్థులకు కొత్తదనం చూపిస్తున్న పాఠశాల యాజమాన్యం. కలలు, నృత్యాలు పండుగలు కనుమరుగైపోతున్న ఈ రోజుల్లో పిల్లలకి అవన్నీ గుర్తు తెచ్చేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు పిల్లలకు గుర్తు చేస్తూ నేర్పుతున్నారు. విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు సోమవారం నిర్వహించిన బతుకమ్మ పండుగ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆ పాఠశాల యాజమాన్యానికి ప్రశంసలు కురిపించారు. కోలాటాలతో ఆటపాటలతో పిల్లలు పిల్లల తల్లిదండ్రులతో సహా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటి రాములు, ఉపాద్యాయులు వెంకన్న, సరిత, స్వప్న, సులోచన, సుమలత, పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇంతే జార్ గంజ్ పోలీసుల విజ్ఞప్తి



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 30: దసరా మరియు బతుకమ్మ పండుగ సందర్భంగా ఎవరైనా ప్రజలు వారి బంధువుల ఇంటికి వెళ్లేటప్పుడు ఇంట్లో ఎటువంటి విలువైన వస్తువులు నగలు డబ్బులు పెట్టకూడదని,అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వలని దసరా పండుగ సందర్భంగా రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్లో వేచి ఉన్నప్పుడు మీ నగలు మీ పర్స్ జాగ్రత్తగా ఉంచుకోగలరనీ,జేబు దొంగల ఉంటారనీ,బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ఒంటరిగా కాలనీలలో నడుచుకుంటూ వెళ్లేటప్పుడు చైన్ స్నాచర్స్ నగలు దొంగతనం చేసే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని పండుగ ల సీజన్ సందర్భంగా షాపింగ్ చేసే సమయంలో రద్దీ ఉన్న ఏరియాలో తమ వస్తువులను ఎప్పటి కప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని ఇంతేజర్ గంజ్ ఇన్స్ పెక్టర్ మచ్చ శివకుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.

## చర్చి అధ్యక్షులు,కమిటీ సభ్యులను సన్మానిచ్చిన కాంగ్రెస్ కార్పొరేటర్లు

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 30: వరంగల్ తూర్పు లోని 1893లో నిర్మితమైన అతి పురాతనమైన క్రిస్టియన్ బాప్టిస్ట్ చర్చిని ఇటీవల నూతనంగా నిర్మాణం చేయడం జరిగినది. చర్చి ప్రారంభ ఉత్సవాలు సోమవారం నుండి ప్రారంభ మైన సందర్భంగా, వరంగల్ తూర్పు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి కొండ సురేఖ ఆదేశానుసారం కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ , కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు వారినీ పూలమాల,శాలువాలతో సన్మానించడం జరిగినది వరంగల్ తూర్పులో ఇలాంటి అద్భుత చర్చి నిర్మాణం జరగడం నిజంగా చాలా ఆనందదాయకమని గతంలో కొండ సురేఖ శాసనసభ్యులుగా ఉన్నప్పుడు కోటి రూపాయలను చర్చి నిర్మాణానికి మంజూరు చేశారనీ, త్వరలో కొండ సురేఖ మంత్రి హోదాలో ప్రారంభానికి వస్తారని ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు కమిటీ సభ్యులకు తెలిపినారు. చర్చి ప్రారంభోత్సం సందర్బంగా కమిటీ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు తమ శుభాకాంక్షలు తెలుపుతూ కమిటీ సభ్యులు సీనియర్ పాస్టరు బాబ్జి కీ, కమిటీ అధ్యక్షులు సాల్మన్ కు సభ్యుల కోరికపై కొండా సురేఖ మురళీధర్ రావు 5 లక్షల రూపాయలు పంపగా కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజు అయూబ్ లు కలసి వారికీ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం కార్పొరేటర్లు కావటి కవిత, వసుకుల బాబు, ఫుర్ ఖాన్, బసవరాజ్ కుమార్, బాలినే సురేష్, చింతాకుల అనిల్, భోగి సువర్ణ సురేష్, పోశాల పద్మ, గుండు చందన పూర్ణచందర్, మరియు డివిజన్ అధ్యక్షులు జన్ను వివేక్, భాసాని కరుణాకర్,బోట్ల ప్రసాద్, కుసుమ సతీష్, కమల్, సకినాల రంజిత్,జన్ను భాస్కర్,కుర్మిల సంపత్, రేణిగుంట్ల శివ, దూడయ్య, బొబ్బిలి సన్నీ, మరియు మహిళా అధ్యక్షురాలు స్వప్న సోషల్ మీడియా అధ్యక్షురాలు సోమలక్ష్మి, పుష్ప, ఆశా దేవి,స కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూచన రవీందర్ మాజీ కార్పొరేటర్ యాకుబ్ పాషా మారేడు నర్సయ్య బొట్ల సదానందం, తోట వేణు, బసవరాజు రాజు తోట హరీష్ కత్తెరసాల వేణు, తదితరులు పాల్గొన్నారు.



# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 30: సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిడబ్ల్యూ ఎంసీ కౌన్సిల్ హాల్లో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో చేయాల్సిన ఏర్పాట్ల పై సంబంధిత విభాగాల అధికారులతో జరిగిన సమావేశంలో కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు ఆమె పలు సూచనలు చేశారు. బల్దియా ఆధ్వర్యంలో ఇటీవల గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించడంపై, అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలలో క్షేత్ర స్థాయిలో సమిష్టిగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి మేయర్ అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో దసరా, బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటారని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బల్దియావ్యాప్తంగా బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు.

బతుకమ్మల నిమజ్జనం నిమిత్తం బల్దియా పరిధిలోని చిన్న వడ్డేపల్లి, కట్ట మల్లన్న , ఉర్స్ గుట్ట రంగ లీలా మైదానం, తోట మైదానం, శివనగర్ గ్రౌండ్, రంగసాయిపేట, ఖిలా వరంగల్, బేస్తం చెరువు, మామునూరు పెద్ద చెరువు, బంధం చెరువు, భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి దేవాలయం, మెట్టుగుట్ట, పద్మాక్షి టెంపుల్, మడికొండ చెరువు, తదితర చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు అక్టోబర్ 4వ తేదీ లోగా పూర్తి కావాలని ఆదేశించారు. కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఎలాంటి లోటుపాట్లకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఎస్సీలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఇన్చార్జి సిపి రవీందర్, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, శానిటేషన్ ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోండి

## ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోండి – ప్రిన్సిపల్ లచ్చయ్య.









హుజురాబాద్ సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): పట్టణంలోని న్యూ కాకతీయ పాఠశాలలో ఆదివారం గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి జలీల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు హన్సి పొన్నం వెంకటేశం పర్యవేక్షణలో టెస్టులకు సంబంధించిన విన్యాసాలు జరగగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎల్లో, అరేంజ్, గ్రీన్, బ్లూ బెల్టులను, సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కరాటే మాస్టర్ జలీల్ గత కొంతకాలంగా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థిని, విద్యార్థులకు పెంపొందించడానికి, చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేసుకునే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో విద్యార్థులుగా తయారు చేస్తున్న మాస్టర్ ని అభినందించారు.

విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దశలో పయనించాలని స్మార్ట్ ఫోన్ అనే మహమ్మారి కి అలవాటు అయి సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. నిరుపేదలైనటువంటి తల్లిదండ్రుల కలలను సాకారం అయ్యే విధంగా సత్ప్రవర్తనలో కూడిన చదువును చదివి పేదరికాన్ని నిర్మూలించాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన అద్భుతమైన విన్యాసాలకు అతిథులు ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.

అనంతరం గ్రాండ్ కరాటే మాస్టర్ వెంకటేశం, మాస్టర్ ఎండి జలీల్ ను పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా అసోసియేషన్ కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు, హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, టౌన్ ఎస్సై మహమ్మద్ యూనిస్ అలీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల ప్రిన్సిపల్ లచ్చయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ముప్పై వ వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఖాలిద్. హుస్సేన్.ఎం.గోపాల్ రావు, వెంగళరావు న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ బి రాజ్ కుమార్, పాత్రికేయులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం

వాయిస్ టుడే న్యూస్ మేళ్లచెరువు ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మేళ్లచెరువు మండలంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి ఆలయ అర్చకులు కొంక పాక. శివ విష్ణు వర్ధన శర్మ. ధనుంజయ శర్మ . అభిషేక పూజలు నిర్వహించిన అనంతరం మేళ్లచెరువు మండలం, కందిబండ గ్రామమునకు చెందిన. గడ్డం శ్రీనివాస్ రెడ్డి. ధర్మపత్ని రమాదేవి .కూతురు ప్రవళిక. సోమవార పర్వదిన సందర్భంగా సుమారు 300 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జులకొండారెడ్డి. కమిటీ సభ్యులు మోదుగుల గణేష్. ఆలయ సిబ్బంది. కె. కొండారెడ్డి. లంకెల నరసింహారెడ్డి. మొదలగు వారు పాల్గొన్నారు.

## రాజమండ్రి ఆర్డీవోగా కృష్ణ నాయక్



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజమండ్రి రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఆర్ కృష్ణ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలని అనుసరించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ డివిజన్ పరిధిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని అన్నారు. జిల్లా, డివిజనల్, మండల స్థాయి అధికారులతో, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటానన్నారు. ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలో కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటి కలెక్టరు గా పనిచేస్తున్న ఆర్ కృష్ణ నాయక్ పూర్తి స్థాయిలో రాజమండ్రీ ఆర్డీవో గా బాధ్యతలు తీసుకున్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటి కలెక్టరు, కొవ్వూరు ఇంచార్జ్ ఆర్డీఓ నుంచి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆర్డీవో కు అభినందనలు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి మూసీ బాధితులకు సంఘీభావం



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జగదీష్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి,చామకూర మల్లారెడ్డి, మహమూద్ అలీ, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి తదితర ప్రముఖులతో కలిసి మూసీ బాధితులకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం మూసీనది ప్రక్షాళన,సుందరీకరించాలనే తలంపుతో పెద్ద సంఖ్యలో ఇండ్లను కూల్చేందుకు ప్రయత్నిస్తూ మార్కింగ్ చేయడంతో బాధితులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. బాధితులకు తమ పార్టీ కొండంత అండగా ఉంటుందని భరోసానిస్తూ, సంఘీభావం చెబుతూ కే.టీ.రామారావు నాయకత్వాన బీఆర్ఎస్ ప్రముఖులు మూసీ నది ఒడ్డున ఉన్న అత్తాపూర్ సందర్శించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం అత్తాపూర్ లోని పార్కులో పెద్ద సంఖ్యలో గుమిగూడిన బాధితులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ తమ పార్టీ అండగా ఉంటుందని వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు. ఈ బృందంలో కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్,బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ,పటోళ్ల కార్తీక్ రెడ్డి,బాల్క సుమన్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,కోతి కిశోర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఇల్లందకుంట సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము ఇల్లందకుంట మండలం వంతడుపుల గ్రామంలోని వరి పొలాలను సదర్శన అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలే మార్గమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వరికి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక సన్న రకాలకు మాత్రమే బోనస్ ఇస్తామనడం సిగ్గుచేటు అన్నారు. దొడ్డు రకాల వడ్లకు కూడా500, బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులకు 2, లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పారు. రైతులకు, మరియు కౌలు రైతులకు, రైతు భరోసా ఎకరానికి 15,000 వేల రూపాయలు భూమి లేని రైతు కూలీలకు 12,000 వేల రూపాయలు ఇస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక అనేక కొర్రీలు పెడుతూ ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. వెంటనే మ్యానుఫెస్టోలో, ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. లేనియెడల రైతులను రైతు కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు రైతు సంఘం నాయకులు ఉజ్జతుల రవి, ఆరెల్లి ఓదెల్, సప్పి శ్రీనివాస్, విక్రమ్, వెంకటేశ్వర్లు, కొమురయ్య, రాజయ్య,తిరుపతి, పలువురు రైతులు పాల్గొన్నారు.



## ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

కరీంనగర్ సెప్టెంబర్ 30(వాయిస్ టుడే)ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేష్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఇట్టి వైద్య శిబిరంలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు, విద్యార్థినీ విద్యార్థులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ బదిరులు అయినంత మాత్రాన మానసికంగా కృంగిపోవద్దని కష్టపడి చదివితే ఏదైనా సాధించ వచ్చని న్యాయ సేవ అధికార సంస్థలో పనిచేస్తున్న బదిరుడైన ఉద్యోగిని చూపిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ కల్పించారు పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చు అని కష్టపడి చదువుకోవాలని విద్యార్థుల విద్యార్థులను కోరారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాదికార సంస్థ కార్యదర్శి కె వెంకటేష్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వైద్యులు, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



## పుడమి తల్లిని కాపాడే బావి భారత పౌరుల మవుదాం

**భూమి. నీరు. గాలి. కాలుష్యం నుండి కాపాడుదాం.**

**పర్యావరణ పరిరక్షణకు అడుగులు వేద్దాం.**

**కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసిసర్ పాలడుగు నగేష్**

వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల చింతలపాలెం, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్ మరియు తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్ – యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ బృందం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలను ఇద్దరి చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది.ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పిల్లలు అందురు భాగస్వామ్యలు అయి భావి తరాలకు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై ఉంది.పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని, మనం మట్టి,గాలి, నీరు, కు నిత్యం సంబంధం కలిగి ఉన్నాం. ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగం పై అవగాహణ కల్పించారు. ప్రతి పిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలను పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను తయారు చేశారు. పాఠశాలలోని ఎక్కువ వయసు ఉన్న చెట్టుని మదర్ ట్రీగా ప్రకటించి దానికి పూజా కార్యక్రమం నిర్వహించి ఇక నుంచి పాఠశాలలో ఈ చెట్టుని పూజించాలి, గౌరవించాలి, మంచి జరుగుతుందని భావించాలి అని నిర్ణయించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మరియు ఎం ఈ ఓ యన్.శ్రీనివాస్ , వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఉస్మాన్ షేక్. ఉపాధ్యాయ బృందం. శ్రీనివాసాచారి, శ్రీను, సురేష్, ఫాతిమా జ్యోతి, నిర్మల కుమారి, పద్మావతి, సరిత, సిఆర్పి నాగయ్య, సిజిఆర్ జిల్లా ఇంచార్జి మామిడి శంకరయ్య, ప్రోగ్రాం డైరెక్టర్ నగేష్.

**పాఠశాల నుండి లీడ్ ఎర్త్ లీడర్స్**

సంజయ్ 9వ తరగతి . శ్రావ్య 9వ తరగతి . హరీష్ 8వ తరగతి .
తేజస్విని 8వ తరగతి. ఏసు పాదం 7వ తరగతి. నాజియా 7వ తరగతి .
జీవన్ 6వ తరగతి .రోహిత్ 6వ తరగతి.
మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీలు పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ హెచ్చరిక**

**పోలీస్ పబ్లిక్ గ్రీవెన్స్ కు 54 ఫిర్యాదులు..**

**అర్జీదారులకు భోజన సదుపాయాలు కలగజేసిన పోలీసులు**



ఏలూరు, సెప్టెంబర్ 30(వాయిస్ టుడే ప్రతినిధి) అధిక వడ్డీల పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు చూసుకుంటామని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ హెచ్చరించారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఎస్పీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి జిల్లా ఎస్పీ కి పిర్యాదు లను అందజేశారు. ఎక్కవగా వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలను గురించి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదుల అందాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఎవరైనా అధిక వడ్డీల పేరుతో అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కుటుంబ అవసరాల కోసం ఇతరుల వద్ద నుండి డబ్బులు వడ్డీ కి తీసుకునే సమయంలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని పేర్కొన్నారు. డబ్బులు తీసుకునే సమయాలలో ప్రాంసరీ నోటు లను పూర్తి చేసిన తర్వాతే సంతకాలను చేయాలని ఖాళీ ప్రాంసరీ నోట్లో పై సంతకాలు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. చెక్కులు ఇచ్చే సమయంలో ప్రజలు చెక్కులపై ఎంత డబ్బులు తీసుకుంటున్నామనే విషయాలు తప్పనిసరిగా వ్రాయాలని లేకపోతే ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద నుండి డబ్బులు తీసుకోకుండా, ప్రభుత్వరంగ బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలను మంజూరు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా లభించే లోన్లను పొందాలని హితవు చెప్పారు. బాధితులు అందజేసిన 54 ఫిర్యాదు పై సత్వరమే చట్ట ప్రకారం సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ ఫోన్ లో అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శ్రీ సత్య సాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో ఫిర్యాదుదారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ముంబై ఢిల్లీ కలకత్తా చెన్నై మహా నగరాల నుండి సిబిఐ అధికారులు అంటూ పోలీస్ అధికారులు అంటూ ఫోన్ చేసి మీరు మత్తు పదార్థాలు సరఫరా చేశారని లేదా డబ్బులు హవాలా రూపంలో మార్పులు చేశారని, దానిపై కేసులు నమోదు చేశామని చెప్పి డబ్బులు గుంజుకునే వారి పట్ల జాగ్రత్త వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఎవరికైనా అటువంటి ఫోన్ కాల్స్ వస్తే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ గాని లేదా సైబర్ సెల్ నెంబర్ 1930కు సమాచారం అందించాలని ఎస్పి సూచించారు.

## బొజ్జ విజయ భారతి, తారకం లకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



వాయిస్ టుడే, హనుమకొండ: ప్రజా హక్కుల నేత సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది అమరుడు బొజ్జ తారకం మరియు ఇటీవలే పరమాపదించిన తారకం సతీమణి బొజ్జ విజయభారతి చిత్రపటాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన బొజ్జ తారకం 8వ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భార్య భర్తలు ఇద్దరు కూడా సమాజ హితంకోసమే పనిచేసారని అన్నారు. పౌర హక్కుల ఉద్యమాల్లో ఎంతో క్రియాశీలంగా పాల్గొంటున్న తారకం కీ రాజకీయ నాయకుడిగానే కాకుండా రచయితగా కూడా మంచి పేరుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన గొప్ప నేతగా ఎమ్మెల్యే అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆర్పీఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల పైడి, కొంద్ర నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 30) సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు. సారపాక గ్రామం బూర్గంపాడు మండలం కి చెందిన కువారపు మంగ గత కొంతకాలంగా అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నానని సొంత స్థలం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితి కారణంగా ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నానని ప్రభుత్వం తరపున ఇల్లు ఇప్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తు ను పరిశీలించి జిల్లా హౌసింగ్ శాఖకు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మేదర్ బస్తీకి చెందిన కానుకుర్తి ధనలక్ష్మి గత 30 సంవత్సరాలుగా మేదర బస్తి రైల్వే కట్ట పక్కన ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నామని రైల్వే వారు అన్ని ఇల్లు తొలగించారని అందులో మా ఇల్లు కూడా ఉన్నదని ప్రభుత్వం వారు రామవరం బ్రిడ్జి పక్కన ఇళ్ల స్థలాలు కేటాయించారని తన కొడుకు కానుకుర్తి రమేష్ పేరు మీద 343 ప్లాట్ వచ్చిందని తన కొడుకు మరణించినందున ఎమ్మార్వో వారు పట్టాను నా పేరు మీదుకు మార్చి ఇస్తామని చెప్పి వయసులో పెద్దదాని అయిన నన్ను రేపు రా ఎల్లుండి రాని గత సంవత్సరం నుండి తిప్పుతున్నారని ఆ ప్లాట్ యొక్క పట్టాన్ని నా పేరు మీద ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం తహసిల్దార్ కు ఎండార్స్ చేశారు. సారపాక గాంధీనగర్ కు చెందిన కువ్వారపు ప్రణవి ఎనిమిదో తరగతి చదువుతున్నానని భద్రాచలం లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు ఫ్రీ సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం విద్యాశాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన గిరిజన ఆదివాసీలు బీసీ కులస్తులు ఎస్టీ లంబాడ కులస్తులు వారు సుమారు 100 కుటుంబాలు నివాసం ఉంటున్నామని గత 30 సంవత్సరాలు నుండి మాకు కరెంటు సదుపాయం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని రాత్రివేళలో విశేషాలు క్రిమికీటకాలు వల్ల మాకు ప్రాణహాని ఉన్నదని కరెంటు సదుపాయం లేక రాత్రివేళ దోమల బారిన పడి విష జ్వరాలు సోకి ఆస్పత్రి పాలవుతున్నామని మా ఇండ్లకు ఇంతవరకు ఇంటి పన్నులు పంచాయతీ వారు ఇవ్వడం లేదని మాకు వెంటనే కరెంటు సదుపాయము ఇంటి పనులు కట్టించుకొని రసీదులు కల్పించి మాకు న్యాయం చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం జిల్లా పంచాయత అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ పట్టణ పరిధిలోని దమ్మపేట మెయిన్ రోడ్డు నుండి శివనగర్ ప్రవేశ రోడ్డు వరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయినదని, దశాబ్ద కాలం నాడు నిర్మించినటువంటి కాలువలు చిన్నవి అయిపోయి వరద ఉధృతికి సరిపోక నీళ్లన్నీ రోడ్డు పైకి, ఇళ్లల్లోకి ప్రవేశించి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని కావున ధ్వంసమైన రోడ్డును పునర్నిర్మాణం ప్రధాన కాలువలు కూడికతీత పెద్దవిగా నిర్మించడం చేపట్టాలని శివనగర్ ప్రాంత వాసులు చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం మున్సిపల్ కమిషనర్ పాల్వంచకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యా చందన, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటే షీట్లు తొలగిస్తాం





## బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

మందమర్రి సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): నేర చరిత్ర గలవారు సత్ప్రవర్తనతో ఉండాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం మందమర్రి సర్కిల్ పరిధిలో గల రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారు నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. మంచిగా జీవిస్తే భవిష్యత్తులో అధికారుల సూచనల ప్రకారం రౌడీ షీట్ తొలగిస్తామని అన్నారు. తొందరపాటు నేరాలు చేసిన వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మారాలని తెలిపారు. రౌడీ షీటర్ అనే పదం తమ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. డాక్టర్ పిల్లలు డాక్టర్స్ అవుతున్నారని, పోలీస్ ఆఫీసర్ పిల్లలు పోలీస్ ఆఫీసర్స్ అవుతున్నారని, ఇదే మాదిరిగా రౌడీ షీటర్స్ పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా తయారవుతారని పేర్కొన్నారు. నేర ప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతి ఒక్కరిపై నిఘా ఉంటుందని తెలిపారు. మంచిగా జీవిస్తే భవిష్యత్తులో రౌడీషీట్ తొలగించేందుకు అవకాశం ఉందని అన్నారు. నేర ప్రవృత్తి విడిచి పెట్టే వారిపై పాజిటివ్ షీట్లు తెరుస్తామని అందులో వారు చేసే మంచి పనులు కూడా రికార్డ్ చేస్తా మన్నారు. గతాన్ని మరచి మారిన మనసుతో ముందడుగు వేయాలని ఏసిపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, సర్కిల్ ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగులేటి మీద ప్రజాదరణ ఓర్వలేక కక్ష సాధింపు

**జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి అనంత రెడ్డి**



ముదిగొండ మండలం సెప్టెంబర్ 30 వాయిస్ టుడే : కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వంను అస్థిర పరిచేందుకు బిజెపి పార్టీ ప్రోద్బలంతో రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నివాసాలు, వ్యాపార సంస్థలపై ఐటి, ఈడి దాడులు జరుగుతున్నాయని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి అనంత రెడ్డి అన్నారు సోమవారం ముదిగొండ పొంగులేటి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఆరోపించారు. శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసాలపై జరిగిన ఈడి దాడులపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజా పాలన అందిస్తున్న మంత్రులు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని దర్యాప్తు సంస్థలు ఈడి దాడులు చేసి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే కుట్రకు బిజెపి పార్టీ తెర తీసిందన్నారు. బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ దేశ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీ సీట్లు అందించకుండా గుణపాఠం చెప్పారని అనంత రెడ్డి విమర్శించారు. టిడిపి జేడీయూ పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని నడుపుతున్న సరేంద్ర మోడీ సర్కార్ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు చేస్తున్న కుయుక్తుల్లో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నివాసాలపై ఈడి దాడులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని "ఢీ" కొట్టే సత్తా బిజెపి పార్టీ కి లేదన్నారు. దేశంలోని బిజెపి పార్టీ పట్ల పేద, మధ్యతరగతి ప్రజల్లో వ్యతిరేకత విపరీతంగా వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోని బలమైన నేతలను భయాందోళనకు గురిచేస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు, మచ్చలేని ప్రజాభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని రాజకీయంగా దెబ్బ తీయలేరన్నారు. దేశ సంపదకు కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేస్తూ అవినీతిపరులకు అండదండలు అందిస్తూ బిజెపి పార్టీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చేస్తున్న దాడులను ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా తిప్పికొడతామన్నారు. శ్రీనివాస రెడ్డి పై జరుగుతున్న ఈడి దాడులకు బిజెపి పార్టీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని జిల్లా కాంగ్రెస్ నాయకులు ముదిగొండ మండల పొంగులేటి ముఖ్య అనుచరుడు దేవరపల్లి అనంతరెడ్డి విమర్శించారు.. ఈ కార్యక్రమంలో కొమ్ము ఉపేందర్, లడ్డ,రఫీ, రామ్ ప్రసాద్,ఉదయ్,రాజేష్,తదితరులు ఉన్నారు.



## వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపాలి

**ప్రభుత్వానికి సీపీఎం వినతి.**

భద్రాచలం, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): కరకట్ట స్లూయిజ్ లకు మరమ్మత్తులు చేపట్టి ఏఎంసీ కాలనీ కి వరద ముప్పు నుండి శాశ్వత పరిష్కారం చూపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి. నర్సారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగానే ఏఎంసీ కాలనీ ఏర్పాటైందని వారు గుర్తు చేశారు. సోమవారం సీపీఎం శాఖ మహాసభల్లో భాగం గా స్థానిక ఎ ఎం సీ కాలనీ శాఖ ఐదవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు, ఎం. బి. నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అనేక కాలనీలను ఏర్పాటు చేసిన చరిత్ర ఒక సిపిఎం కే దక్కుతుందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు నెలలో ఎఎంసి కాలనీ లో సగ ప్రాంతం ముంపు గురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అప్పుడు రాజకీయాలు చేసే నాయకులకు ప్రజలు కష్టాలు కనిపించడం లేదని విమర్శించారు. ఎఎంసి కాలనీ ఏర్పడి 35 సంవత్సరాలు అవుతున్నప్పటికీ స్థానిక సమస్యలు అపరిష్కృతం గానే ఉన్నాయని అన్నారు. గతం లో సున్నం రాజయ్య ఎంఎల్ఏ గా ఉన్న రోజుల్లో ఆ నిధులతోనే కాలనీ వ్యాప్తంగా రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు జరిగిందని వారు గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎఎంసి కాలనీ అభివృద్ధి కోసం దశల వారీగా ఆందోళనలు నిర్వహించేలా శాఖా మహాసభలలో ప్రణాళిక రూపొందిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు ఉస్తేల జ్యోతి అధ్యక్షత వహించారు. పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, యు జ్యోతి, డి. సీతాలక్ష్మి, నాగరాజు, కుంజా శ్రీను, స్థానిక సభ్యులు అల్లాడి సత్యవతి, ముత్యాలు వెంకటేశ్వర్లు, సీత, రమ, రజియా, కళావతి, నరసింహారావు, కొక్కెరపాటు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా ఈ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా శ్రమదానం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 30) స్వచ్ఛతా హి సేవ – 2024 (సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ) గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈరోజు కొత్తగూడెం మున్సిపాలిటీ ఈ – ఫౌండేషన్ ఐటిసి – వావ్ ( డబ్ల్యు ఓ డబ్ల్యు)వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం తెలంగాణ హై స్కూల్ ఆవరణలో స్వచ్ఛ శ్రమదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆవరణలో గ్రౌండ్‌లో ఉన్నటువంటి సింగిల్ యూస్ ప్లాస్టిక్ అంతా ఏరివేసి గ్రౌండ్‌ను , స్కూల్ ఆవరణను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ) ప్రభు దయాల్ మాజీ ఎంఈఓ ( ఎం ఈ ఓ)జుమ్మిలాల్ స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ ఎన్సిసి ఆఫీసర్ బి.వీరు నాయక్ ఎన్సీసీ టీము & ఈ – శ్రీ ఫౌండేషన్ ఐ.టి.సి – డబ్ల్యు ఓ డబ్ల్యు ప్రతినిధి పి. రవి స్కూలు విద్యార్థిని విద్యార్థుల స్కూల్ స్టాఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం




జరిగింది

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 1 అక్టోబరు 2024




## అన్ని మతాలను గౌరవించే గొప్ప దేశం మన దేశం

### నూతన చర్చి భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

### చర్చి నిర్మాణంలో భాగస్వామి అవుతా: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వాయిస్ టుడే, హనుమకొండ: భారతదేశం సర్వమత సమ్మేళనం, అన్ని మతాలను గౌరవించే గొప్ప సంప్రదాయం కలిగిన దేశం మన భారతదేశం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం 58వ డివిజన్ వడ్డేపల్లిలోని ది ఇండియన్ పెంతకొస్టల్ చర్చి వారి సౌజన్యంతో నూతన చర్చి భవనానికి శంకుస్థాపన (ఆలయ పునాది )కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమత సామరస్యం అనేది అంతర్గతంగా భారతీయ భావన అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, వైవిధ్యమైనదని.. అనేక నమ్మక వ్యవస్థలు ఒకే పరిసరాలలో తమ సరైన స్థానాన్ని పొందే ఒక ప్రత్యేకమైన వాస్తవికతను అందిస్తుందని తెలిపారు. ఆలయ పునః నిర్మాణంలో అందరు ఏకమావడం చాలా శాంతిషకరమైన తరుణం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మన ఒడిదోడుకుల ప్రపంచంలో ఉదయం వేల సగటు మనిషి తాను నమ్మిన దేవుడి సన్నిధిలో కూర్చోవడం గొప్ప అనుభూతి కలిగిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే గా నా వంతు భాద్యతగా ఆలయ నిర్మాణం(చర్చ్ ) లో భాగస్వామ్యం అవుతానన్నారు. నా చిన్నతనం నుంచి చూసిన చర్చి అభివృద్ధి చెందటం ఒక శుభపరిణామం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్బంగా స్థానిక పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేయగా చర్చి పెద్దలు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా నాయకులు డాక్టర్ శ్రవణ్, స్థానిక డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, పున్నం చందర్, ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షులు మేరీ, సీనియర్ నాయకులు తాళ్లపల్లి రవీందర్ (జె.కే ), పాస్టర్ కోర్నిలే ఎస్, స్టేట్ పాస్టర్ అధ్యక్షులు హరోన్, టీసీఎఫ్ పాస్టర్లు మరియు వరంగల్ ఏరియా పెంతకొస్టల్ పాస్టర్ లు, వడ్డేపల్లి IPC పెద్దలు, విశ్వాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన అధికారులను ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు.తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగ విరమణ చేసిన డి.ఎస్.పి (మహిళా పోలీస్ స్టేషన్) కే. వెంకటేశ్వరరావు, ఏ.ఎస్.ఐ ఏ భీమేశ్వరరావు( ట్రాఫిక్), జి. సాయి రామకృష్ణ (ఏ.ఆర్.ఎస్.ఐ) మరియు ఎం.వి రమణ (హెడ్ కానిస్టేబుల్ వన్ టౌన్) లను జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ సాలువ కప్పి ఘనంగా సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. పదవి విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా స్వయంగా వచ్చి తనను కలవచ్చని ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## డిజిపి చేతుల మీదుగా బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఏఎస్సై ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 30) వర్టికల్స్ వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రతిభ కనపరిచిన అధికారులకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర డీజిపి జితేందర్ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.జిల్లా నుండి జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.తిరుపతిరావు "బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్" గా డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఏఎస్ఐ తిరుపతిరావు గారిని ప్రత్యేకంగా అభినందించారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన విధులను బాధ్యతతో,నిబద్ధతతో నిర్వర్తిస్తే ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై రాణాప్రతాప్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి

### ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ను ప్రారంభించిన నారా భువనేశ్వరి



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజలకు ఉపయోగపడే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేసారు. 1997లో ప్రారంభించిన ట్రస్ట్ విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం, వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సహాయం చెయ్యడానికి ఎప్పుడూ ముందుటుందన్నారు. స్థానిక ప్రకాశంనగర్ లో గోరంట్ల శాంతారావు (జిస్సార్) మెమోరియల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో "ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్" ను సోమవారం ఆమె ప్రారంభించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సీఈవో రాజేంద్రకుమార్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిఎస్సార్ మెమోరియల్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వెంకట లక్ష్మి, ఎండి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో భువనేశ్వరి మాట్లాడుతూ చంద్ర బాబు 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు రాజమండ్రి ప్రజలు నన్ను తోబుట్టువులా ఆదరించారు. మా కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. అప్పట్లో ఎంత బాధలో ఉన్నా, ప్రజలు చూపిస్తున్న ఆదరణ, ఇస్తున్న భరోసాతో ధైర్యం తెచ్చుకున్నాను. మాకు ఆశ్రయం ఇచ్చి అండగా నిల్చి, నన్ను ముందుకు నడిపించిన రాజమండ్రి ప్రజలు నా కుటుంబ సభ్యులు.వారిని ఎన్నటికీ మరువలేను" అని ఆమె పేర్కొ న్నారు. రాజమండ్రి ప్రజలు, దాతలు గురించి ఎంత చెప్పినా తక్కువేనని, వారందరికీ పాదాభివందనాలు అని ఆమె పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంక్ ఎక్కడ పెట్టాలనే ప్రశ్న వచ్చినప్పుడు రాజమండ్రిలో తప్పకుండా పెట్టాలని వెంటనే ప్రారంభించి రుణం తీర్చుకోవాలని అనుకున్నాను. డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ ముందుకొచ్చి సహకరించారు. ఆయన తల్లి వెంకటలక్ష్మి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి సహకారం వల్లనే ఇది సాధ్యపడింది' అని ఆమె స్పష్టం చేసారు.

హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతిలో బ్లడ్ బ్యాంకులు ఉన్నాయని భువనేశ్వరి చెబుతూ 4 వది రాజమండ్రిలో ప్రారంభించామన్నారు. 4 లక్షల 8 వేల దాతల యూనిట్లు రక్తం సేకరించి, అవసరమైన వారికి ఉచితంగా రక్తం సరఫరా చేస్తున్నామన్నారు. గర్ల్స్ ఎడ్యుకేషన్ కోసం గండిపేటలో జూనియర్ కళాశాల ప్రారంభించామని, 2 కోట్ల రూపాయలు స్కాలర్ షిప్ అందించామని ఆమె తెలిపారు. ట్రస్ట్ ప్రారంభించిన ఈ 27ఏళ్ళ ప్రస్థానంలో సహకరించిన దాతలకు, వాలంటీర్లకు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ పక్షాన ఆరోగ్య సంరక్షణకు సంజీవిని, మొబైల్స్ క్లినిక్ ప్రారంభించామన్నారు. కుప్పం, సాలూరు, వంటి చోట్ల క్లినిక్ లు ఉన్నాయని, ఆమె తెలిపారు. ఎన్.టి.ఆర్ ట్రస్ట్ 13542 హెల్త్ క్యాంపులు నిర్వహించి 20 లక్షల మందికి వైద్య సేవ అందించామన్నారు. 21కోట్ల 60లక్షల రూపాయల మందులు ఉచితంగా అందించినట్లు భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ సుజల ద్వారా క్లస్టర్ ప్లాంట్ నిర్మించామ న్నారు. గోదావరి వరదల్లో చిక్కుకున్న వారిని ఆదుకున్నామని, ఇవన్నీ తమ వాలంటీర్ల వల్లనే సాధ్య పడిందని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ ట్రస్ట్ మరెన్ని కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తుందని భువనేశ్వరి తెలిపారు.

రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న కార్యక్రమాలు అద్వితీయమన్నారు. ఎన్నో పార్టీలు, వేల కోట్ల రూపాయల నిధులు ఉన్నప్పటికీ ఏ పార్టీ చేయని విధంగా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కార్యక్రమాలు అందిస్తోందని అన్నారు. బసవతారకం కేన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మందికి వైద్యం అందిస్తుండగా, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తంచేసారు.డాక్టర్ రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ, రక్తం లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అందుకే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఇక్కడ బ్లడ్ బ్యాంకు నెలకొల్పాలని భావించి, అడిగిందే తడవుగా ఇక్కడ ఏర్పాటుచేసినందుకు భువనేశ్వరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరూ సహకరించాలని ఆయన కోరారు. దాతలు కూడా సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలను ఆయన వివరించారు.అనంతరం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ అంబులెన్స్ ను నారా భువనేశ్వరి జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలోజిఎస్ ఎల్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, ఐ ఎం ఏ అధ్యక్షులు డా గురుప్రసాద్, డాక్టర్ అగస్త్యరాజు శ్రీనివాసరాజు, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు నియోజకవర్గంలో జలయజ్ఞం చేస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట మండలం మల్లాపురం,సైదాపూర్ గ్రామాల చెరువులకు నీరు అందిచే దిశగా జలయజ్ఞం లో భాగంగా చెరువులు,కాల్వలను పరిశీలించి అధికారుల తో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించారు.

ఆ తర్వాత మల్లన్న సాగర్ నుండి గండి చేరువు,సైదాపూర్ చెరువుకు నీరు విడిచిపెట్టాలని అధికారులతో మాట్లాడారు.కాల్వను సందర్శించారు.గండి చెరువుకు వెళ్లే కాలువ నుండి సైదాపూర్ గ్రామానికి వెళ్ళేందుకు మరొక కాల్వను సొంత నిధుల తో ఏర్పాటు చేసి సైదాపూర్ చెరువు నింపాలని అధికారులకు సూచించారు.అనంతరం మల్లాపూర్ గ్రామానికి వచ్చే కాల్వ వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

## వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వీడండి

### రాత్రిపూట వైద్య సేవలు అందించండి....

### ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



అనంత పురం సెప్టెంబర్ 30 వాయిస్ టుడే : శింగనమల మండల కేంద్రం లో ఆరోగ్య కేంద్రంను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రోగులతో రోగులతో మాట్లాడారు.రోగులు పలు సమస్యలు ఎమ్మెల్యే కు తెలిపారు. ముఖ్యంగా రాత్రిపూట చిన్న ఆరోగ్య సమస్య తలెత్తిన రాత్రి డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో అనంతపురం కు వెళ్లాలని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందిస్తూ, రాత్రిపూట డాక్టర్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులు ను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఎక్స్-రే యంత్రాలు మరమ్మతులు చేపట్టి త్వరగా రోగులకు అందుబాటులో తేవాలని జిల్లా అధికారులకు సూచించారు.గత 5 ఏళ్ల లో ఎమ్మెల్యే ఆస్పత్రిని సందర్శించిన దాఖలాలు లేవని, నిర్లక్ష్యం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నీటి ఆర్.ఓ., జెనరేటర్ లను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్వంత నిధులతో మరమ్మతులు చేపించి, అందుబాటులో కి తెచ్చారు. ఔట్ సోర్స్ ఉద్యోగుల జీతాల గురించి సంబంధించిన అధికారులు తో మాట్లాడతానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్ళు ఆస్పత్రిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శాలినిదొర, చిదంబర దొర, బోయ సత్తి, కాయల రమణ యాదవ్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు తరపున పోరాడుతా: వినయ్ భాస్కర్

### సమైక్యవాదులకు తొత్తుగా వ్యవహరించిన నాయిని

### అభివృద్ధి సమయానికి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది

### ఉద్యమకారులను విమర్శించడం సిగ్గుచేటు



వాయిస్ టుడే, హనుమకొండ: అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు తరపున పోరాడుతా అని మాజీ ఛీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నగరాభివృద్ధిపై విసిరిన సవాల్ ను స్వీకరిస్తూ వినయ్ భాస్కర్ సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో నయీంనగర్ బ్రిడ్జి పైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో నిండు అసెంబ్లీలోనే నల్ల జెండాను ప్రదర్శించానని అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి సమైక్యవాదులకు తొత్తుగా వ్యవహరించి మానుకోటలో తెలంగాణ వాదులపై తుపాకీ ఎక్కు పెట్టావని మండిపడ్డారు. నీకు దమ్ముంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. 2020 ఆగస్టులో దేశంలో ఎక్కడ కురువని విధంగా మొదటిసారి హనుమకొండ లో దాదాపు 27.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని వినయ్ భాస్కర్ తెలిపారు. అంతటి వరదలు వచ్చినప్పుడు కూడా బాధితులకు అండగా ఉన్నానని.. నగరాన్ని ముంపు నివారణ నగరంగా వరదల ప్రభావం ప్రజలపై పడకుండా చేసేందుకు దాదాపు 500 కోట్లు ఆనాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ మంజూరు చేశారని గుర్తుచేశారు. 100 ఫీట్ల రోడ్డు, నయీంనగర్ నాల, సమ్మయ్య నగర్ నాల మీద బ్రిడ్జ్, ఇతర పనుల కోసం నాడే టెండర్లు పిలవడం జరిగిందన్నారు. నగర ప్రజల ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని ముందు సమ్మయ్య నగర్ నాలాను పూర్తి చేయడం జరిగిందని.. నయీం నగర్ నాలా అభివృద్ధి సమయానికి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని వినయ్ భాస్కర్ తెలిపారు. కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా, పలు హోదాలలో పనిచేశానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం బాగులేదని ఉద్యమకారులను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తమిళనాడులో బీసీల రాజ్యాధికారం, బీసీ ల కోసం అమలు అవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా అమలవుతున్నాయో పార్టీ తరపున అధ్యయనం చేసేందుకు వెళ్లాలన్నారు వినయ్ భాస్కర్. కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు, బీసీలకు ఇచ్చిన ఇతర హామీలు అమలు చేసేంతవరకు పోరాడుతానని వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఉద్యమకారులను ఆదుకున్న, ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకై పాటుపడ్డానని వినయ్ భాస్కర్ తెలియజేశారు. మా కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతున్నారని వినయ్ భాస్కర్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్లు యాదవరెడ్డి, సుందర్ రాజ్ యాసుందర్ రాజ్ యాదవ నూ కార్పొరేటర్లు చెన్నం మధు, సంకు నర్సింగారావు, బీఆర్ఎస్ నాయకులు రావుల దయాసాగర్, మహిమూద్, సోనీ, నరేష్, పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితులకు 4 సంవత్సరాల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా

## ఎస్పీ రావుల గిరిధర్, ఐపిఎస్



వాయిస్ టుడే ప్రతినిది వనపర్తి: పోలీస్ స్టేషన్ పానగల్ కేసు నెంబర్ 16/ 2024 యూ /SECTION 307 ఐపీసీ . కోర్టు కేసు నెంబర్ (ఎస్సి ) 23 /2024 .ఈ సందర్భంగా పానగల్ ఎస్సై శ్రీనివాసులు కేసు యొక్క వివరాలు తెలుపుతూ తేదీ 01..02.2024 రోజున పానగల్ మండలం కేతపల్లి గ్రామానికి చెందిన గాలి గళ్ళ మునిస్వామి తన ఇంటి దగ్గర బాత్రూం గుంత గురించి, నవ్వల్ల శేఖర్ కేతపల్లి గ్రామ స్తుడైన అతను అతను పాత కక్షలు మనసులో పెట్టుకొని బాత్రూం మోరి కాల్వ గురించి తన ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకుని వచ్చి మునిస్వామి భార్య మైబుసమ్మ తలపై కొట్టగా రక్తదాయము అయినది మునిస్వామి అడ్డము పోయినచో అతనిని కూడా కొట్టినాడు అని ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ వెను కేసు నంబరు 16/2024 యూ /S 307 ఐపిసి గా (ఎఫ్ఐఆర్ ) నమోదు చేయడం జరిగినది. తదుపరి ఎస్ఐ వేణు విచారణ చేసి నేరస్తుని పై కేసు కు సంబంధించిన చార్జిషీట్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు ఛార్జ్ షీట్ వేయడం అయినది. అప్పటినుండి ఇప్పటివరకు కేసు విచారణ జరుగుతున్నది.అప్పటి నుండి సీనియర్ సివిల్ కోర్టు వనపర్తి ఈ కేసు నడుస్తున్నది 12 సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ రవీందర్ , మరియు కోర్టు లైసెన్ చిన్నారెడ్డి, హెచ్ సి,1818 కానిస్టేబుల్ స్వామీ, పీసీ 2455 సాక్షులను జడ్జి ముందర ప్రవేశపెట్టి వాదోపవాదములు.విన్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రజనీ కేసు నేరస్తుని పై నేరము రుజువు కావడంతో నేరస్తునికి 4 సంవత్సరాలు జైలు శిక్ష, మరియు 1000 రూపాయలు జరిమానా విధించడం జరిగినది.వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపిఎస్ ఆదేశానుసారం సీఐ వనపర్తి శ్రీ నాగభూషణం రావు, మరియు ఎస్సై శ్రీనివాసులు యాదవ్ పానగల్ కు సాక్షులను కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటివేట్ చేయడం జరిగింది. ఆరోజు నుండి ఈరోజు వరకు వనపర్తి సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు లో కేసు విచారణ జరిగింది. ఈరోజు సీనియర్ సివిల్ జడ్జ్ వనపర్తి శ్రీమతి రజనీ ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తని పై నేరం రుజువైన అందున నిందితుడికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించడం జరిగినది.నేరస్థునికి శిక్ష పడడానికి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవికుమార్ , తన వాదనలు వినిపించారు, కోర్టు కానిస్టేబుల్ స్వామీ కోర్టు వర్టికల్ ఇంచార్జ్ సహక రించారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను మరియు ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తి అరెస్టు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 30 2024 (వాయిస్ టుడే) : రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ (ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. కిష్టంపేట గ్రామానికి చెందిన కామెర దుర్గయ్య తన ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి తనిఖీచేయగా ఇంటి వెనకాల పెరటిలో 8 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని వెంటనే మొక్కలను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు పెంచుతున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. అలాగే గంజాయి సేవించే వారిపై, గంజాయి పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పదవీ విరమణ పొందుతున్న పప్రధానోపాధ్యాయుడి నీ సన్మాణించిన నాతరి స్వామి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 30 2024 (వాయిస్ టుడే) : నెన్నెల మండల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దండనాయకుల ప్రకాష్ రావు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా నెన్నెల మండల జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లి శాలువాతో సన్మానించి, వారు చేసిన సేవలను గుర్తుచేసిన టి పీ సీ సీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ల గౌడ్, డీసీసీ మెంబర్ దుర్గం బానేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరి శ్రీనివాస్, శంకరయ్య, సంధ్యారాణి, తిరుపతి రెడ్డి, శివలింగం, రాజేష్, వివిధ మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ గురించి 24 గంటల ధర్నా.. బీజేపీ పార్టీ అండగా నిలుస్తుంది

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: మన తెలంగాణ రాష్ట్ర రైతుల కొరకు అసెంబ్లి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మల్కాజ్గిరి మేడ్చల్ ఎంపీ ఈటెల రాజేందర్ అన్న పమెందర్ రీడ్డ్ మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ రాష్ట్ర నాయకులుదాసరి మల్లేశం పడమటి జగన్ మోహన్ రెడ్డి పక్కిర్ రాజెందర్ రెడ్డి,రైతు హామీల సాధనా దీక్ష 24 గంటల ధర్నా చౌక్ ఇందిరాపార్క్ దగ్గర చేస్తున్నటువంటి రైతు హామీలైన కాంగ్రెస్ గ్యారంటీలను తెలంగాణ రైతాంగంకి 12 వేలు రైతు కూలీల ఖాతాలో జమ చేయాలి. 2 రెండు లక్షల రూపాయలు రుణమాఫీ వెంటనే చేయాలని , ఫసల్ బీమా యోజన అమలు చెయ్యాలి. రైతులకు 500 రూపాయలను బోనస్ గా ఇవ్వాలి, రైతు హామీ దీక్షకుమద్దతగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరుగారంటీలని అమలు చేస్తానని చెప్పడం జరిగింది. కానీ ఈ 6 గ్యారంటీలను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలతో చెలగాటం ఆడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏదైతే హామీ ఇచ్చిందో దానిని అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు తెలంగాణలో హైడ్రా పేరుతో హై డ్రామా చేస్తూఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా ప్రజలను హామీలను పక్కతోవ పట్టిస్తూ హైడ్రామా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. వెంటనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో పాటు రైతు రుణమాఫీ రైతుబంధును, రైతు భరోసాను, 12 రైతు కూలీల ఖాతాలో జమ చేయాలి, మరి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అనేకమంది నాయకులు రైతులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ అత్యధిక పని దినాలు పెంచాలి

### అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

వాయిస్ టుడే ప్రతినిధి వనపర్తి : ఉపాధి హామీ కూలీలకు 2025-26 సంవత్సరంలో అత్యధిక పనిదినాలు కల్పించేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా పరిషత్, మండల అభివృద్ధి అధికారులు, ఎపీఒలతో సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-26 సంవత్సరానికి పనుల ఎంపికకు తయారు చేయవలసిన ప్రణాళిక, తయారులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పనుల ఎంపిక గ్రామ సభల నిర్వహణ పై అదనపు కలక్టర్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, జెడ్పి సీఈవో యాదయ్య, అడిషనల్ డి ఆర్ డి ఓ రామ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈవోలు, టిఏలు, మరియు ఎఫ్ఏలు పాల్గొన్నారు...

## రజని కర్రి పాయింట్ ఆధ్వర్యంలో అన్నదానం



భద్రాచలం, సెప్టెంబర్ 30.( వాయిస్ టు డే ). భద్రాచలం ఐటిడిఎ రోడ్ లోని రజని కర్రి పాయింట్ ఆధ్వర్యం లో సోమవారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ వాజేడు ఎం పి ఓ దివంగత ఎడవల్లి లక్ష్మి నరసింహారావు జన్మదిన సందర్భం గా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన సతీమణి, రజని కర్రిపాయింట్ నిర్వాహకురాలు ఎడవల్లి రజని ఒక ప్రకటన లో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పరిసర ప్రాంతంలోనీ వృద్ధులకు ఆధ్వర్యంలో అన్న దానం చేసినట్లు రజని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముర్ల ఉమాదేవి, హిమజ పాల్గొన్నారు .

## లాభాల వాటాపై ఇతర కార్మిక సంఘాల తప్పుడు ప్రచారం

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): కంపెనీ సాధించిన లాభాలు కార్మికులకు చెల్లించే వాటాపై ఇతర కార్మిక సంఘాలు అధికార పార్టీ సంఘమైన ఏఐటీయూసీ యూనియన్ మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఏఐటీయూసీ యూనియన్ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఫిట్ సెక్రటరీ రామకృష్ణ అన్నారు. సోమవారం ఆర్కే.పి ఓ సి పి నందు గేట్ మీటింగ్ లో వారు మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాల వివరాలను కార్మికులకు తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా గురించి కార్మికులలో అనేక సందేహాలు ఉండి ఆందోళన చెందుతున్నారని అన్నారు.లాభాలపై అవగాహన లేని ఇతర కార్మిక సంఘాలు అధికార పార్టీ సంఘమైన ఏఐటీయూసీ యూనియన్ పై బురద జల్లుతున్నారని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కంపెనీకి వచ్చినటువంటి వాస్తవ లాభాలను వివరిస్తూ దానిలో కంపెనీ విస్తరణకి, కొత్త ప్రాజెక్టులకు కొంత ఖర్చు తీసివేయగా మిగిలిన నెట్ ప్రాఫిట్ 10 శాతం నుండి 30 శాతం వరకు పెంచి కార్మికులకు సగటున 1.90.000 రూపాయలు 07-10-2024 న అందజేయడానికి ఏఐటీయూసీ యూనియన్ ఎంతగానో కృషి చేసిందని వివరించారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు 5000 రూపాయల లాభాల వాటా చెల్లించడానికి యూనియన్ కంపెనీని ఒప్పించడం జరిగిందని తెలిపారు. బి.ఎల్.ఆర్ బోనస్ కోసం 29-09-2024 న ఢిల్లీలో జరిగిన మీటింగ్ లో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు పాల్గొని దీపావళి బోనస్ గత సంవత్సరం కంటే ఎక్కువగా 93.750 రూపాయలను ఇవ్వడానికి కంపెనీని ఒప్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజ్ కుమార్, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, రాజేశ్వరరావు, బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కలవాల శంకర్, జగన్, లక్ష్మణ్, రాయమల్లు, శశి, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.






## 108 స్టాల్‌కు లక్కీడ్రా తీసిన అధికారులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 30 2024 (వాయిస్ టుడే) : ఎం పి, ఎమ్మెల్యే, కలెక్టర్ ఆద్వర్యం లో మార్కెట్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. 15 వ తేదిన 156 వ్యాపారస్తులు కు గాను 108 స్టాల్ కు లక్కీ డ్రా తీసుకోవడం జరిగింది. కానీ అల్లాట్ మెంట్ చేసుకోలేదు 108 మంది లబ్దిదారులలో 78 మంది మాత్రమే 10000/- డిపాజిట్ చేసుకోవడం జరిగింది. మార్కెట్ ప్రారంభోత్సవం అయిన తరువాత కూడా వారు మార్కెట్ బయట కూరగాయలు అమ్ముకుంటున్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయములో డిపాజిట్ కట్టిన 78 మందికి చైర్ పర్సన్, కమిషనర్, స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బంది ఆద్వర్యంలో అల్లాట్ మెంట్ కొరకు 78 మందికి లక్కీ డ్రా తీయడం జరిగింది. మార్కెట్ నోటీస్ బోర్డు లో అతికించడం జరుగుతుంది. పేర్లను చూసుకొని అక్టోబర్ -1 నుండి మార్కెట్ లోపల వారి స్థానం లో కూరగాయలు విక్రహించవలేను ఎవ్వరూ కూడా బయట కూరగాయాలు అమ్మరాదు ఒక వేల అమ్మినచో వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకొనబదతాయని తెలిపారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుదారుల అర్జిదారులను స్వీకరించిన ఎస్పీ

వాయిస్ టుడే ప్రతినిది వనపర్తి : ఈ రోజు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 12 ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.భార్యాభర్తల ఫిర్యాదులు 02,పరస్పర గొడవలు 03,భూ తగాదాలు 07,మొత్తం 12 ఫిర్యాదులు వచ్చాయి.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



కోదాడ/మోతే : సెప్టెంబర్ 30. వాయిస్ టుడే ప్రతినిధి). అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మోతే మండల పరిధిలోని గోల్ తండ గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుపేదలందరికీఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి తొమ్మిది నెలలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా నష్టపోయిన పంటలకు, కూలిపోయిన ఇండ్లకు వెంటనే పరిహారం చెల్లించాలన్నారు. నూతనపింఛన్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను వెంటనే అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. అంటు వ్యాధులు, విష జ్వరాల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులల లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మందుల కొరత నివారించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు గుగులోతు పత్య నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో గ్రామ కార్యదర్శిగా గూగుల్ తు కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండ రాములు, బానోతు లచ్చిరాం, చర్లపల్లి మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు జ%శీ%పాల స్వరాజ్యం, సిపిఎం సీనియర్ నాయకులు అచ్చాలు, గ్రామ నాయకులు ధరావత్ బిచ్చు, గుగులోతు బాలాజీ, రవీందర్,పుల్ సింగ్, మల్సూర్, సాములు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## సిటీ హెూటల్‌ను ప్రారంభించిన వనపర్తి మున్సిపాల్ చైర్మన్ పుట్టపాక మహేష్

వాయిస్ టుడే ప్రతినిధి వనపర్తి : ఎం ఏ ఖయ్యూం మరియు మహమ్మద్ హమీద్ ఆహ్వానం మేరకు.వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ రంగ టాకీస్ పక్కన కొత్తకోట రోడ్డు లో నూతన సిటీ హెూటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మరియు వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య,వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ విభూతి నారాయణ చీర్ల సత్యం సాగర్ జంపన్న నక్క రాములు చంద్రకళ ఎల్ఐసి కృష్ణ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ఏ ఆర్ గౌడ్ ఆరిఫ్ ఇర్ఫాన్ ఎండి ఫజల్ అస్లాం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవును రాజ్య మాతగా మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయం

### అధ్యక్షులు రామకోటి రామరాజు



వాయిస్ టుడే సెప్టెంబర్ 30 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా భారతీయ సాంప్రదాయంలో ఆవుకు ఉన్న సంస్కృతిక ప్రాధాన్యతను గుర్తించి అవును రాజ్య మాతగా ప్రకటిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆవు అమ్మ లాంటిది. సకల దేవతలు కొలువై ఉంటారన్నారు. వ్యవసాయంలో ఆవు పేడ వాడడం వల్ల ఆహారంలో పోషకాలు అందుతాయని, ఆవులకు ప్రాచీన కాలం నుంచి ఆధ్యాత్మిక, శాస్త్రీయ, సామాజిక, ఆర్థిక, అంశాల్లో ప్రాముఖ్యత ఉందని పేర్కొని, దేశి ఆవులు తగ్గిపోతుండడంపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసి ఈ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి రాష్ట్రం కూడ ఈ తోవలోనే నడవాలన్నారు. ప్రతి హిందువు ఇంట్లో ఓ గోమాత తప్పకుండ ఉండాలన్నారు.



## ఇప్పల గూడెం గ్రామంలో క్రిస్టల్ కంపెనీ

### సదానంద్ సీడ్ పత్తి పైన రైతు ప్రదర్శన క్షేత్రం

వాయిస్ టుడే సెప్టెంబర్ 30( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇప్పల గూడెం గ్రామంలో క్రిస్టల్ కంపెనీ సదానంద్ సీడ్ పత్తి పైన రైతు ప్రదర్శన క్షేత్రం జరిగింది ఈ మీటింగ్ లొ క్రిస్టల్ కంపెనీ ప్రతినిధి శ్రవీన్ కుమార్ (టీ బీ ఎం ) మరియు బైరామ్ రమేష్ పాల్గొని సదానంద్ సీడ్ పత్తి యొక్క దిగుబడిని మరియు ముఖ్య లక్షణాలను రైతులకు వివరించడం జరిగింది ఈ మీటింగ్ కి గజ్వెల్ మార్కెటింగ్ మరియు జగదేవ్పూర్ మార్కెట్ నుండి డీలర్స్ హాజరైయి రైతులకు సదానంద్ సీడ్ పత్తి ముఖ్య లక్షణాలను మరియు సదానందు పత్తి దిగుబడులను కంపెనీ యొక్క ప్రయోజనాలు మరియు దిగుబడి సదానందు పత్తి త్వరగా వస్తుందని అధిక కాయలు తో ఎక్కువ దిగుబడి వస్తుందని మరియు పత్తి తీయడం చాలా సులభంగా వస్తుందని సదానందు పత్తి గురించి వివరించారు విషయాలను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ మీటింగ్ లొ నాగరాజు,( హనుమాన్ ట్రేడర్స్ జగదేవపూర్ ) చెన్నారెడ్డి ( శ్రీనివాస ఆగ్రో ట్రేడర్స్ ) రాజిరెడ్డి ( జ్యోతి ఫర్టిలైజర్ గజ్వేల్ ) కృష్ణ(వరలక్ష్మి రైతు సేవ కేంద్రం) బలి శ్రీనివాస్ (హునామాన్ పర్టిలైజర్ గణేష్ పల్లి) మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు అధిక మొత్తము లొ ఈ యొక్క రైతు ప్రదర్శన క్షేత్రంలో పాల్గొన్నారు.

## ఎస్ సి పి డబ్ల్యూఏ వారి ఆధ్వర్యంలో బైబుల్ విజ్ఞాన యాత్ర

వాయిస్ టుడే /షాద్ నగర్ /సెప్టెంబర్ 30: రంగారెడ్డి జిల్లా షాదనగర్ నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల బైబుల్ విజ్ఞాన యాత్ర ను షాదనగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య ప్రారంభించారు.ఇ యాత్రలో దర్శించు ప్రదేశములు.ప్రపంచములో అతిపెద్దదైనా క్రైస్తవ దేవాలయము కరుణపురం చర్చ్, కర్మేల్ క్యాంపస్, ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చ్, షాద్ నగర్ బస్టాండ్ నుండి షాద్ నగర్ పాస్టర్స్ నియోజకవర్గం నుంచి 100మంది కుటుంబ లతో వెళ్లారు.ఇ కార్యక్రమం లో, ఎస్ సి పి డబ్ల్యూ ఏ అధ్యక్షులు రెవ. స్వామిదాస్,రెవ. జోసెఫ్ అంజన్న పాస్టర్స్, ఫ్రాంక్లిన్,దేవయ్య, తిమోతి, కృష్ణ పాల్, శామ్యూల్, పీటర్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



# గురువన్న పేట లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారానికి ఒడిగట్టిన దుండగున్నీ కఠినంగా శిక్షించాలి

### అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష




వాయిస్ టుడే సెప్టెంబర్ 30( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): సిద్దిపేట జిల్లా చేర్యాల కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో అభం శుభం తెలియని ఏడవ తరగతి చదువుతున్న బాలికపై ఇటీవల ఒక దుండగుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడని చాలాసార్లు ఆ అమ్మాయిపై అత్యాచారం చేశాడని ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డా దుర్మార్గున్ని ప్రభుత్వం పోలీసు కఠినంగా శిక్షించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో ఒక డాక్టర్ పై అత్యంత పాషవికంగా అత్యాచారం ఘటనకు ఒడిగట్టిన సంఘటనను మరువకముందే తెలంగాణలో సిద్దిపేట జిల్లా లో గల కొమురవెల్లి మండలంలోని గురువన్న పేట గ్రామంలో అభం శుభం తెలియని పసిపాపపై అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన వెలుగులోకి రావడం ప్రభుత్వము మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఇలాంటి ఘటనలు అనేకమార్లు అనేకచోట్ల జరుగుతున్న కఠినమైన చట్టాలు చేసిన దేశంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు కళాశాలల వద్ద పాఠశాలల వద్ద ఆకతాయి మూకలు ఆడపిల్లలను వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు ఆడపిల్లలను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు భయం లో మునిగిపోతున్నారని ఎక్కడ నుండి ఏ దుండగుడు వచ్చి తమ ఆడబిడ్డలను పాడు చేస్తారనే భయం తల్లిదండ్రులు ఉంటుందని అన్నారు వ్యసనాలకు బానిసలై మధ్యము డ్రగ్స్ సేవిస్తూ ప్రేమ పేరుతో ఏకమంది ఈ దేశంలో బలి అయిపోతున్నారని అన్నారు వరంగల్ శ్రీ లక్ష్మీ ఘటన నుండి నిర్భయ అభయ దిశ మొదలుకొని మారుమూల పల్లెల్లో అనేకమంది ఆడపిల్లలు అత్యాచారాలకు గురై తమ మానప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఇంట్లోని సొంత కుటుంబ సభ్యులను నమ్మలేని పరిస్థితులకు వ్యవస్థ దాపరించిందని ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు అత్యాచార ఘటనలు జరిగినప్పుడు బాధిత కుటుంబం మానసికంగా వేదనకు గురవుతుందని మనోధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు పోలీస్ తీసుకోవాలని సత్వర న్యాయం తగు న్యాయం జరుగుతుందని ఆ కుటుంబానికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని తెలియజేశారు ఆడపిల్లలను బ్రతికించాల్సిన బ్రతకనివ్వాల్సిన అవసరం సమాజంపై ప్రభుత్వాలపై ఉందని భేటీ పడావో బేటి బచావో అన్న నినాదం ప్రకటనలకే తప్ప ఆడపిల్లకు రక్షణ లేదని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామస్థాయి నుండి ఇలాంటి సంఘటనలు చేసిన వారికి విధించే శిక్షల గురించి స్పష్టంగా ప్రచారాల ద్వారా తెలియజేస్తూ ఇలాంటి నేరాలను నివారించడంలో ప్రజల సాయంతో ముందుకు వెళ్లాలని కోరారు ఈ ఘటనకు కారణమైన వ్యక్తులు ఎంతటి వారైనా రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా వారికి కఠిన శిక్ష పడేలా పోలీస్ వారు ప్రభుత్వము చొరవ చూపాలని డిమాండ్ చేశారు ఆ అమ్మాయికి న్యాయం జరిగేంత వరకు విద్యార్థి సంఘాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు ఈ సమావేశంలో స్పందన శృతి పాల్గొన్నారు.

## కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణి స్మిత బాధ్యతలు స్వీకరణ



కొవ్వూరు, సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): విధి నిర్వహణలో నియమ నిబంధనలను పాటిస్తూ, చట్టబద్ధంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ పథకాలను అమలులో పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత అన్నారు.సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం లో ఆమె ఆర్డీవో గా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తనది కాకినాడ జిల్లా పిఠాపురం గ్రామం స్వస్థలమన్నారు. హెల్త్ కేర్ మేనేజ్మెంట్లో పీహెచ్డీ చేసి, 2022 గ్రూప్ వన్ పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు.తొలి పోస్టింగ్ గా 2023 అక్టోబర్లో కళ్యాణదుర్గం ఆర్డీవో గా మొదటిసారి బాధ్యతల చేపట్టినట్లు చెప్పారు. ఎన్నికల అనంతరం జరిగిన బదిలీలపై కొవ్వూరు ఆర్డీవో గా బదిలీ అయింది అన్నారు. గతంలో రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా అచీవర్స్ అవార్డును అందుకోవడంతోపాటు, గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా పీజీ లో గోల్డ్ మెడల్ తీసుకున్నట్లు తెలిపారు. కళ్యాణదుర్గంలో చేసిన అనుభవంతో కొవ్వూరులో అందరితో కలిసి పని చేస్తానన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలులో , జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు, డివిజన్ మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని విధి నిర్వహణ చేస్తానన్నారు.

## లబ్దిదారులకు 500ల గ్యాస్ సిలిండర్ పత్రాలు అందజేత



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 30: దేవరకద్ర నియోజకవర్గం: భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మీ పథకం లో ద్వారా 500 లకే గ్యాస్ సిలిండర్ సంబంధిత పత్రాలు భూత్పూర్ మండలం కు చెందిన లబ్ధిదారులకు.. అధికారులు, తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, అందజేశారు . ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కట్టెల పోయి తిప్పలు తప్పిందని అన్నారు మహిళలు గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ 500 కే సిలిండర్ హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అక్క, చెల్లెమ్మలకు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, మహిళలకు ఇప్పటికే ఉచిత బస్ సౌకర్యం గెలిచిన 2 రోజులకే అమలు చేయడం జరిగిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, తదితర హామీలు కూడా త్వరలోనే చేస్తామని తెలిపారు, ఇప్పటికే 98% శాతం రుణమాఫీ మాఫీ చేశామని, రుణమాఫీ కా సమస్యను పరిష్కరి, అక్టోబర్ నుండి రేషన్ కార్డులు ఇస్తామని, దసరా నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, త్వరలో క్వింటాల్ వరికి 500 బోనాస్ ఇస్తామని, జనవరిలో రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తామని అన్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుంచి 69 వేల కోట్లు అప్పు ఉంటే పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ నాయకులు ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని గత ప్రభుత్వం చేసిన అప్పుకు ప్రతినెల కాంగ్రెస్ ప్రభుత్వము 5 వేల కోట్ల రూపాయల మిత్తిని కడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు, గ్యాస్ సిలిండర్ పొందిన సిలిండర్ పైసల్ అకౌంట్ లో పడకపోతే బ్యాంకు కి వెళ్లి వివరాలు అడగండి అని తెలియజేశారు కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపాలిటీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పల్లాకు లేదు

### రైతుల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత కొమ్మూరిదే

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మురవి

వాయిస్ టుడే సెప్టెంబర్ 30 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా చేర్యాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గాని జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గోదావరి ఎస్ఆర్ఎస్ పి అధికారులను ఆదేశించిన వెంటనే తపాస్ పల్లి రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసి డ్యాం ను నింపారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్మురవి మాట్లాడుతూ.. తపాస్ పల్లి జలాలను ఆలేరు నియోజకవర్గానికి మళ్లించడం లేదని కాదల్చుకొని టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారలు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులపై కొమ్మురవి ఫైర్ అయ్యారు. గత పాలకుల నిర్లక్ష్యం వలెనే తపాస్ పల్లి రిజర్వాయర్ నీటి జలాలు సిద్దిపేటకు తరలించడంలో బీఆర్ఎస్ నాయకులు ముఖ్య పాత్ర పోషించారని అలాంటి నాయకులు తపాస్ పల్లి డ్యాం గురించి కానీ నీటి జలాల గురించి మాట్లాడడం సిగ్గుచేటని హెచ్చరించారు. ఆనాడు లేని సోయి ఈనాడు రావడం దయ్యాలకు వేదాలు వల్లించినట్లుగా ఉందని కొమ్మురవి ఆశ్చర్యపోయారు. రైతులు రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అందుకు 18,000వేల కోట్ల రుణమాఫీ దిశగా చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు ఉన్న ఎమ్మెల్సీ నేటి ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆనాడు గోదావరి జలాలను మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాదాలు కడిగి నీళ్లను మళ్లించి ఇక్కడి రైతుల పొట్టను కొట్టిన ఘనతను మర్చిపోయారా అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇలాంటి అనవసరపు మాటలు మాట్లాడితే రైతులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ప్రాంత రైతంగానికి ప్రజలకు మీరు చేసిన అరాచకాలు, అవినీతి జలదోపిడి అన్ని ఆధారాలు ఉన్నాయని సరైన సమయంలో గుణపాఠం చెపుతామని పేర్కొన్నారు. ఇకనైనా దొంగ ప్రకటనలు మానుకొని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములై నిజాయితీని చాటుకోవాలని తెలిపారు. లేదంటే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని తెలిపారు. ఈ సమావేశంలో, పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పిఎసిఎస్ చైర్మన్ మేరుగు కృష్ణ, కౌన్సిలర్ తార -యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ మాధవరెడ్డి,రాంపూర్ మాజీ సర్పంచి శంకర్ గౌడ్,వేచరేణి మాజీ సర్పంచి జ్యోతి-వెంకటేష్,భూమని బాలరాజు, బండ కనకయ్య, తాళ్లపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ అండ



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే) కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుర్మ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా రెండు లక్షల రూపాయల చెక్కును అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ పారిపల్లి తిరుపతి, సీనియర్ నాయకులు బడికిల సంపత్, వంశీకృష్ణరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణంలో మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు



మందమర్రి సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు పిలుపు మేరకు, చెన్నూరు శాసనసభ సభ్యులు వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం మందమర్రి పట్టణంలో 24 వార్డులలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని మాట్లాడుతూ ఈ సభ్యత్వం ఐదు సంవత్సరాల వరకు పనిచేస్తుందని, ఒక్కరికి వంద రూపాయల చొప్పున రుసుం చెల్లించాల్సిందిగా అలాగే ప్రతి మహిళా ఇది వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని, ముఖ్యంగా మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని దీనికి నిదర్శనమే ఆరు గ్యారెంటీ పథకాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండ భాస్కర్ ,మాజీ మండల అధ్యక్షుడు కదారి జీవన్ కుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పాల్గొన్నారు.






# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలి

**పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**

**ఎస్ సి కె ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కాంట్రాక్టు కార్మికులు ఆందోళన**

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే): సింగరేణిలో ఉన్న 25 వేల మంది కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని,ఇ ఎస్ ఐ తక్షణం అమలు చేయాలని, పెండింగ్ సమస్యల పరిష్కరించాలని ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి సి అండ్ ఎండి కి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్సీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సోమవారం హైదరాబాదులోని స్టేట్ లేబర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. కనీస వేతన జీ.ఒ లను తక్షణమే విడుదల చేయాలని 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని , సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్టేట్ లేబర్ కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం హైదరాబాదులోని సింగరేణి భవన్ కు వెళ్లి సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వినతి పత్రాలను సి అండ్ ఎండి లేక పోవడంతో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ కి అందజేశారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల బోనస్ రూ 5000 ఎటువంటి షరతులు లేకుండా ఓబి, నర్సరీలో కోల్ ట్రాన్స్ పోర్ట్ తో సహా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు అందజేయాలని కోరడం జరిగింది. సింగరేణి యాజమాన్యం ఇ.ఎస్.ఐకి చెల్లించాల్సింది 6 నెలల అడ్వాన్సును వెంటనే చెల్లించి ఇఎస్ఐ సదుపాయం వెంటనే ప్రారంభించాలని 2022 లో జరిగిన ఒప్పందంలో పెండింగ్ ఉన్న అంశాలను అమలు చేయాలని, కన్వేయన్స్ డ్రైవర్లకు యాజమాన్యం చెల్లిస్తున్న వేతనాలను నేరుగా అందించాలని, నర్సరి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని , తదితర సమస్యలపై వినతి పత్రాలను అందజేయడం జరిగింది. వినతి పత్రాలపై స్పందించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ సమస్యలను సి అండ్ ఎం.డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ఎస్సీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేందర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు, రవివర్మ రాజేష్ , సతీష్ పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై ఐక్యమత్తంగా పోరాడాలి

**సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో**




వాయిస్ టుడే సెప్టెంబర్ 30( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా కడవేర్గు సిపిఎం పార్టీ సభ్యులు కార్యకర్తలు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలపై ఐక్యంగా,పట్టుదలతో పోరాడితే ఎంతటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభను జయప్రదం కావాలని కడవేర్గు బస్టాండ్ వద్ద గల సిపిఎం జెండాను కొంగరి వెంకట మావో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆరుట్ల మల్లేశం అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఇందులో కొంగరి వెంకట మావో మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న బూర్జువా, భూస్వామ్య లక్షణాలు గల ప్రభుత్వాలు బడా భూస్వాముల కార్పొరేట్ వర్గాల కొమ్ముగాస్తు పేదలను, రైతులను, కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ మోయలేని భారాలు మోపుతున్నారని ఈ విధానం సరైనది కాదని గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంఘటితంతో సిపిఎం సభ్యులు కార్యకర్తలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలను గుర్తించి సంఘటితంగా పోరాడితే సమస్యలన్నీ పరిష్కరించబడతాయని కడవేర్గు గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలపై సిపిఎం పార్టీ రాబోయే రోజుల్లో అధ్యయనం చేస్తుందని ప్రస్తుతం గ్రామంలోని ప్రజలు రేషన్ కార్డుల కోసం పెన్షన్ల కోసం ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని ఈ సమస్యలతో పాటు గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి సమస్య, వీధిలైట్ల సమస్య భూ సమస్య లు పరిష్కారం కాకుండా ఉన్నాయని వీటిపై ఇంకా లోతుగా గ్రామంలో అధ్యయనం నిర్వహించి పోరాటాలకు రూపకల్పన చేస్తామని సిపిఎం నిర్వహించే పోరాటాలకు ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతునిస్తూ భాగస్వాములు కావాలని అప్పుడే గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. ఈ గ్రామ శాఖ మహాసభలో శాఖ కార్యదర్శిగా మర్యాల సత్తయ్య తిరిగి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లా కమిటీ సభ్యులు రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సభ్యులు పిట్టల శ్రీనివాస్, బాగోతం బాబు, జల్లి రాములు, మడికొండ కిష్టయ్య, కోడూరు బుచ్చయ్య, భద్రయ్య, పిట్టల యాదయ్య, ప్రశాంత్, పిట్టలచిన్న మల్లయ్య, బాగోతం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు చెట్లను పెంచండి..
## ప్రాణవాయువుకు తోడ్పడండి

**భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- చెట్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారంరోజు బోనగిరిలోని ఎనిమిదో వార్డులో చెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు 8వ వార్డు కౌన్సిల్ పంగరెక్కల స్వామి, కో ఆప్షన్ మెంబర్ ఇట్టబోయిన సబిత గోపాల్ పాల్గొనడం జరిగింది. మొక్కల పంపిణీ కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చెట్లను నాటాలి అనే దానిని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా నిర్వర్తించాలని, ఎందుకంటే భవిష్యత్తు తరానికి మనము చెట్లను అందించాలని ఆలోచనతోటి కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఎందుకంటే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆక్సిజన్ కూడా అవసరము ముఖ్యంగా చెట్లు మనము వదులుతున్న కార్బన్డైయాక్సైడ్ ను పీల్చుకొని ఆక్సిజన్ మనకు అవసరమయ్యే ఆక్సిజన్ వదులుతాయి భవిష్యత్తులో ఆక్సిజన్ కావాలంటే కూడా చెట్లు పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నదన్నారు. కాబట్టి మనమందరం కూడా చెర్లగంచే కార్యక్రమంలో యాక్టివ్గా ఇన్వాల్వ్ అయిపోయి చెట్లను నాటాలని చెప్పి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిల్ కొంగరకల స్వామి కోఆర్డినేటర్ ఇష్టమైన సబిత సిరిపంగా నాగరాజు, గోపే శివ ఉర్దూరి భరత్ అలాగే ఇఫ్తార్ కురుమ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణాన్ని తాకిన గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- కొండపోచమ్మ,మల్లన్న సాగర్,నుండి విడుదలైన నీరు ఆలేరు పట్టణంలోని పెద్దవాడు దుర్గమ్మ పాదాల చెంతవరకు రావడం తో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం.పెద్దవాగు లో గోధారమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి,నూతన చీర ను సమర్పించి,హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలానికి కృషి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గార్ల చిత్రపటానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ.. ప్రతిపక్షాలకు మంచి పని చేస్తున్న ఆరోపణలను చేయడం తో చురకలంటించారు..గత మీ ప్రభుత్వంలో గోదావరి నీళ్లను ఆలేరు నియోజకవర్గనికి తీసుకొని వచ్చారా అని ప్రశ్నించారు.తపాస్ పల్లి నుండి కొన్నే,బొందుగుల, ఇంకా పలు గ్రామాల చెరువులను మీరు ఎప్పుడైనా నింపారా అని ప్రశ్నించారు. పది రోజులపాటు ముఖ్యమంత్రి,మంత్రులు అధికారులను బ్రతిమిలాడుతూ గోదావరి నీళ్లను తీసుకుని వచ్చి ఆలేరు నియోజకవర్గ రైతుల కాళ్లు కడుగుతున్నామన్నారు.దీని మీద కూడా మీరు దుర్మార్గమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు.గతంలో వర్షాలతో పెద్దవాగు ప్రవహించేదని అన్నారు.ఇప్పుడు ఇంత కరువు కాలంలో కుండ చెరువులు కుంటలు నింపడం కాంగ్రెస్ సాధ్యమైంది అన్నారు. గత ప్రభుత్వం లో కనీసం మల్లన్న సాగర్ తో చెరువులను నింపారా అని అడిగారు. మీ ప్రభుత్వంలో ప్రాజెక్టులతో గంధమల్లను నీటితో ఎందుకు నింపలేదని అడిగారు.. కొందరు ఇప్పుడు వచ్చేవి కాళేశ్వరం నీళ్ళని అంటున్నారు కానీ కాళేశ్వరం మేడిగడ్డ,ఈ రెండు గంగలో కలిసిపోయాయని అన్నారు.కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సారెస్పీ నుండి కొండపోచమ్మ,తపాస్ పల్లి, రిజర్వాయర్లలో నింపి ఆలేరు నియోజకవర్గాన్ని నీళ్లతో సస్యశ్యామలం చేస్తున్నామని అన్నారు. మీ ప్రభుత్వంలో జల యజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారన్నారు.. గంధమల్లను 1.4టిఎంసి తో ఏ ఒక్కరికి నష్టం కాకుండా ప్రాజెక్టు నిర్మాణం చేస్తామన్నారు.ఇలాంటి ఆరోపణలు చేస్తే మీకు స్థానిక సంస్థ ఎలక్షన్స్ లలో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.



## ఆలేరు నియోజకవర్గంలో జలయజ్ఞం చేస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం,సైదాపూర్ గ్రామాల చెరువులకు నీరు అందిచే దిశగా జలయజ్ఞం లో భాగంగా చెరువులు,కాల్వలను పరిశీలించి అధికారుల తో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత మల్లన్న సాగర్ నుండి గండి చేరువు,సైదాపూర్ చెరువుకు నీరు విడిచిపెట్టాలని అధికారులతో మాట్లాడారు. కాల్వను సందర్శించారు.గండి చెరువుకు వెళ్లే కాలువ నుండి సైదాపూర్ గ్రామానికి వెళ్ళేందుకు మరొక కాల్వను సొంత నిధుల తో ఏర్పాటు చేసి సైదాపూర్ చెరువు నింపాలని అధికారులకు సూచించారు. అనంతరం మల్లాపూర్ గ్రామానికి వచ్చే కాల్వ వద్ద ప్రత్యేక పూజలు చేశారు.




**సోమవారంరోజు జరిగిన రైతు దీక్ష కు మద్దతుగా భువనగిరి జిల్లా నాయకులు హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద శాసనసభ పక్ష నాయకులు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో,ఎమ్మెల్యేలు ఎంపీలు, రైతు రుణమాఫీ వెంటనే చేయాలని,యుద్ధ ప్రాతిపదికన రద్దు చేయాలని, ఏలాంటి షరతులు విధించకుండా, రుణమాఫీ అమలు చేయాలని, ఐదు వందల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష కార్యక్రమం చేయడం జరిగింది. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, కిసానమోర్చా జిల్లా అధ్యక్షులు పక్కరు రాజేందర్ రెడ్డి, నర్సింహా యాదవ్,సురేష్ రెడ్డి, చొక్కారెడ్డి,రాములు యాదవ్, పాల్గొన్నారు.**

**- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)**

## నిశిరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

**గుడిహత్నూరు మండలం మేకలగండి వద్ద ఘటన**

ఆదిలాబాద్ : వారంతా నిశిరాత్రి కారులో ఇంటికొస్తున్నారు. మరో 15 నిమిషాలైతే ఇంటికి చేరేవారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను రాసుకుంటూ దూసుకెళ్లింది. అదుపు తప్పి సిమెంట్‌కాల్వలో బోల్తాపడటంతో నలుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద జాతీయ రహదారి-44 పై సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. అదుపు తప్పిన కారు డివైడర్‌ను రాసుకుని దాదాపు వంద మీటర్లు వెళ్లి ప్రమాదానికి గురైంది. అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో మోయిజ్(60), అలీ(8), ఖాజా మోయినొద్దీన్(40), మొహమ్మద్ ఉస్మానుద్దీన్(11) దుర్మరణం పాలయ్యారు. ఆయేషా అఫ్రీన్, ఫరీద్, ఎక్రా, సాథ్‌లు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని సంఘటనా స్థలం నుంచి మూడు 108 అంబులెన్స్‌ల ద్వారా రిమ్స్‌కు తరలించారు. వీరంతా ఆదిలాబాద్‌కు చెందినవారే. మేకల గండి నుంచి ఆదిలాబాద్ 15 కి.మీ.దూరం. 15 నిమిషాల్లో ఇంటికి చేరే వారని అంతలోనే మృత్యువు కబళించిందని బంధువులు రోదించారు.

## నగర పాలక సంస్థ అకౌంట్స్ లో అవినీతి అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్

**కాంగ్రెస్ పాలనలో అవినీతిమయమైన నగర పాలక సంస్థ**

**కమీషన్లు ఇచ్చిన కాంట్రాక్టర్లకే బిల్లుల చెల్లింపు**

**అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి**

చర్యలు తీసుకునే వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తాం. అకౌంట్స్ అధికారులు పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ చిన్నచిన్న కాంట్రాక్టర్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత... కరీంనగర్ నగర పాలక సంస్థ అకౌంట్స్ సెక్షన్ లో అధికారుల చేతివాటం మొదలైంది... చేతివాటానికి సంబంధించిన సాక్ష్యాధారాలు నా దగ్గర ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత... మొన్న కొత్త కమీషనర్ బాధ్యతలు తీసుకునే వరకు 15 కోట్ల 50 లక్షల రూపాయలు కాంట్రాక్టర్లకు పేమెంట్ చేశారు. 10శాతం కమీషన్ ఇచ్చిన వారికి ఇంత... 15 శాతం కమీషన్ ఇచ్చిన వారికి ఇంత అంటూ పేమెంట్లు చేస్తున్నారు.

కాంట్రాక్టర్ సీనియారిటీ... చేసిన పని శాతం... లేదా కాంట్రాక్టర్ అవసరాన్ని బట్టి పేమెంట్ చేయాలనే విషయాన్ని అధికారులు మరిచారు. గడిచిన 10 నెలలుగా 10 నుంచి 15 శాతం ఇచ్చిన వారికే పేమెంట్ చేస్తున్నారు. కమీషన్ ఇవ్వని కాంట్రాక్టర్‌ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పై సుమారు 120 మంది




కాంట్రాక్టర్లు ఆధారపడి జీవిస్తున్నారు. 2 నుంచి 3 సంవత్సరాలుగా పెట్టుబడి పెట్టి పనులు చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లు... ఇప్పుడు కమీషన్ డబ్బులు ఎక్కడి నుండి తేవాలంటూ ఆవేదన చెందుతున్నారు. 15.30 కోట్ల పేమెంట్ పై కలెక్టర్... మున్సిపల్ కమిషనర్... ఇతర అధికారులకు ఫిర్యాదు చేస్తాం.

నగరపాలక సంస్థలు జరుగుతున్న అవినీతిపై కాంగ్రెస్ నాయకులు జవాబు చెప్పాలి.గతంలో పండుగల కోసం అప్పటి ప్రభుత్వం అత్యవసర పనుల నిమిత్తం నిధులు కేటాయించేది. కాంగ్రెస్ పాలనలో చిన్నచిన్న అత్యవసర పనులు చేసిన కాంట్రాక్టర్ కూడా బిల్లులు చెల్లించడం లేదు.

పండగల వేళ చిన్నచిన్న కాంట్రాక్టర్లు వారు చేసిన పనికి పర్సంటేజ్ వైజ్ గా పేమెంట్ ఇవ్వాలి. కాంగ్రెస్ పాలనలో చిన్న చిన్న కాంట్రాక్టర్లు బతికే పరిస్థితి లేకుండా పోయింది. పండగల వేళ చిన్నచిన్న కాంట్రాక్టర్లకు ప్రతి పండుగకు చెల్లించాల్సిన పేమెంటు ఈ సంవత్సరం ఎందుకు చెల్లించడం లేదు. కమిషన్లు ఇచ్చిన వారికి మున్సిపల్ దగ్గర డబ్బులు ఉంటాయి... ఇవ్వని వారికి మునిసిపల్ లో డబ్బులు ఉండవు. పండగ వేళ లేబర్ కు... ఇతర బిల్లులు చెల్లించలేక చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు వారికి అండగా నిలవాలి. నగర పాలక సంస్థలో జరుగుతున్న అవినీతిపై కాంగ్రెస్ నాయకులు చొరువచూపి... కమిషన్లకు పాల్పడుతున్న అధికారులపై విచారణ జరిపించేలా చర్యలు తీసుకోవాలి.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకునే వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తాం.అవసరమైతే సీఎం వరకు వెళ్తాం. నగరపాలక సంస్థ అకౌంట్స్ అధికారులు పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ చిన్నచిన్న కాంట్రాక్టర్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. డివిజన్లో కార్పొరేటర్లు అత్యవసర పనులు కూడా చేయించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు చౌకత్ ప్రధాన కార్యదర్శి వాజిద్ 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరె రవి గౌడ్ 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెల్లోజి శ్రీనివాస్ 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీయూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ 55డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నారాదాసు వసంత రావు , నాదిమ్ పాల్గొన్నారు.